ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 29, సెప్టెంబర్ 2023 16 పేజీలు



# గోదావరిలో ముగ్గురి గల్లంతు

ఇద్దరు యువకుల ప్రాణాలు కాపాడిన గణేష్ నిమజ్జన కమిటీ సిబ్బంది


అంతలోనే మరో యువకుడి అదృశ్యం

గాలిస్తున్న పోలీసులు

అధికారులు దిగ్భ్రాంతి

2వ పేజీలో...






# బై బై గణేశా..

వక్రతుండ మహా గణపతికి వీడ్కోలు

పలికిన జిల్లా వాసులు

కొత్తగూడెం పట్టణంలో అంబరాన్నంటిన శోభాయాత్ర

గంగమ్మ ఒడికి చేరిన విఘ్నేశ్వరుడు

కొత్తగూడెం, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:
తొమ్మిది రోజులు పూజలందుకున్న విఘ్నేశ్వరుడు వెళ్లిరావయ్య... మళ్లీ రావయ్య అంటూ జిల్లా ప్రజలు గణపయ్యకు ఘనంగా వీడ్కోలు పలికారు. ముందుపూజలు అందుకునే వక్రతుండ గణనాథుడికి తొమ్మిది రోజులు పూజలు చేసిన భక్తులు చివరిరోజు గురువారం భక్తిశ్రద్ధలతో సాగనంపారు. గంగమ్మ ముద్దుల తనయుడు గణపయ్యను గంగమ్మ వొడికి చేర్చారు. వాడవాడలా వెలిసిన గణపయ్యను మండపాల నుంచి తీసి ప్రత్యేక వాహనాల్లో కూర్చోబెట్టి డప్పుచప్పుళ్ల నడుమ ఊరేగింపు నిర్వహించారు. స్వామివారి విగ్రహాలను ప్రకాశం స్టేడియం వద్ద నిర్వహించిన శోభాయాత్ర వద్దకు తరలించి ఒకే వరుసలో విగ్రహాలన్నింటినీ తరలించారు. దీంతో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో

2 లో..

అశ్వారావుపేట

# అస్తవ్యస్తం

## జాతీయ రహదారిని తవ్వేశారు



2వ పేజీలో...

గోతుల్లో పడుతున్న వాహనాలు

బెంబేలెత్తుతున్న ప్రయాణీకులు

సెంట్రల్ లైటింగ్ పనుల్లో గందరగోళం

చాలినన్ని నిధులు లేక ముందుకు సాగని నిర్మాణాలు

ఎంఎల్ఎ ఆశయం నెరవేరడం కష్టమేనా

అశ్వారావుపేట, ప్రభాతవార్త
ఆశ్వారావుపేట పట్టణాన్ని సెంట్రల్ లైటింగ్‌తో ముసా_బు చేద్దామనుకున్న ఎంఎల్ఎ మెచ్చా నాగేశ్వరరావు ఆశయం నెరవేరే పరిస్థితులు రోజురోజుకూ సన్నగిల్లుతున్నాయి. ఖమ్మం-దేవరపల్లి మార్గంలో(ఇది జాతీయ రహదారి) సిసి డ్రెయిన్,డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులు, అలానే అశ్వారావుపేట-బూర్గంపాడు (స్టేట్‌హైవే) వైపు కూడా ఇదే అభివృద్ధి కోసం మొత్తం రూ.23.50 కోట్లను మంజూరు తెచ్చారు. దీన్ని ఇప్పుడు ఇంకా తగ్గించారు.

## స్కీం వర్కర్లను నిర్లక్ష్యం చేస్తే పతనం తప్పదు

- డిమాండ్లు పరిష్కరించి సమ్మెలను నివారించండి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు




మాట్లాడుతున్న కూనంనేని సాంబశివరావు

16వ పేజీలో...

# కట్టె కాలే వరకు.. ఇక్కడే ఉంటాం

ఇక్కడే పుట్టాను - ఇక్కడే పెరిగాను

నియోజకవర్గం దాటి పక్క చూపులు చూడలేదు

సిద్దిపేట, సిరిసిల్ల గజ్వేల్ తరహాలో అభివృద్ధి

నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి

మొసలి కన్నీరు కార్చేవాళ్లని కనిపెట్టాలి

## మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

రఘునాథపాలెం సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :
నా కట్టెకాలే వరకు ఇక్కడే వుంటాం.. ఇక్కడే పుట్టాను - ఇక్కడే పెరిగాను..ఇక్కడేవున్నాం.. ఇక్కడే వుంటాం కూడా తుది శ్వాస వరకు ప్రజలకోసం పనిచేస్తూ ప్రజలతో మమేకమై ముందుకు వెళ్తానని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. గురువారం రాత్రి రఘునాథపాలెం



2వ పేజీలో...

# అశ్వారావుపేట అస్తవ్యస్తం

(మొదటి పేజీ తరువాయి..)

పోలీస్ స్టేషన్ మొదలుకుని హెచ్‌పి బంకు వరకూ విపరీతమైన ట్రాఫిక్ సమస్యని దీనిద్వారా దారిలోకి తెచ్చుకోవాలనేది ప్రధాన ఉద్దేశ్యం. అంతే కాదు పట్టణ ప్రధాన మార్గాల్లో మురుగునీటి సమస్యకు ఈ నిధులు పరిష్కారం చూపుతాయని పౌరులంతా ఆశించారు. ఎంఎల్ఎ కి కృతజ్ఞతలు చెప్పుకున్నారంతా. హడావిడిగా పనులు మొదలయ్యాయి. ఐతే ఇంతటి మహత్తర కార్యానికి పురిట్లోనే సంధి కొట్టే ప్రమాదం పొంచి ఉంది. ఖమ్మం-దేవరపల్లి మార్గంలో పేరాయగూడెం హనుమంతుని ఆలయం నుంచి కాకతీయ గేటు దాకా అంతకుముందున్న కాలం చెల్లిన డివైడర్‌ని తవ్వేశారు. కాకతీయ గేటు నుంచి అశ్వారావుపేట వైపు రిలయన్స్ మార్ట్ దాకా సిఆర్ఎస్ మ్యాషనరీ డివైడర్ నిర్మాణాన్ని నత్తనడకన సాగిస్తున్నారు. మిగిలిన భాగమంతా అడుగున్నరకు పైగా లోతుగా తవ్వేశారు. రోజులు గడిచిపోతున్నా ఇది పూర్తిచేయకపోగా, కనీసం ఇండికేటర్లు కూడా పెట్టలేదు. రెడ్‌టేప్ ఏర్పాటు చేయలేదు. దీంతో సుదూర ప్రాంతాలనుంచి ఈ జాతీయ రహదారి గుండా ప్రయాణించే వాహనాలు వేగంగా వచ్చి, ఇక్కడ గోతులు తవ్వారనే ప్రికాషన్స్ లేకపోడంతో అందులో పడిపోయి నానా అవస్థలు పడుతున్నారు. మంగళవారం రాత్రి 7గంటల సమయంలో పాత ఎంపిడిఓ కార్యాలయ సమీపంలో ఇలానే జరిగింది. ఓ కుటుంబం ప్రయాణిస్తున్న కారు గోతిలో పడి ఇబ్బందులు పడ్డారు. వాహనం పూర్తిగా పాడైపోయింది. అక్కడున్న ప్రజలంతా సాయం చేసి కారుని బయటకు తీయడం జరిగింది. కాంట్రాక్టరు గానీ, ఆర్అండ్‌బి గానీ కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదు. అలా గాలికి వదిలేశారు. ఎవరెలా పోతే మాకేంటి అన్నట్లుగా ఉన్నది వీరి ధోరణి. ఇది జాతీయ రహదారి.కోల్‌కతా నుంచి ఇటు ముంబై దాకా వేలాది వాహనాలు ఈ మార్గంలో ప్రయాణిస్తాయి. అందువల్ల నేషనల్ హైవే అథారిటీస్ అయినా పట్టించుకోవాలి కదా. ఈ టౌన్ భాగంలోని రోడ్లు మోకాల్లోతు గోతులతో ధ్వసం అయ్యాయి. కట్టిన డివైడర్ కూడా నాణ్యతాప్రమాణాలకు విరుద్ధంగా ఉన్నదని నిపుణులే చెబుతున్నారు. సరే అంతా పూర్తయ్యాక దీని సంగతేదో చూద్దామని పౌరులంతా వేచి చూస్తున్నారు. ఏదైనా అంటే ఇంకా నిర్మాణదశలోనే ఉన్నప్పుడు నాణ్యత లేదని ఎలా అంటారనే కోణంలో అందరూ ఆగుతున్నారు.

**బూర్గంపాడు రోడ్‌లో అస్తవ్యస్త నిర్మాణాలు :**

ఈ ప్రధాన మార్గంలో విపరీతమైన ట్రాఫిక్ ఉంటుంది. దీని నియంత్రణకు డివైవర్ దాన్తోబాటు సెంట్రల్ లైటింగ్ అనేది అత్యవసరం. డ్రైనేజ్ నిర్మాణం చేపట్టకుండా తత్తిమా పనులు మొదలెట్టారు. ఈ విషయాన్ని ప్రభాతవార్త ఇంతకుముందే చెప్పడం జరిగింది. కొందరి స్వార్థం కోసం మొత్తం ప్రజల ప్రయోజనాలను ఫణంగా పెట్టడం ఎప్పటికీ కుదరదు. ఊట్లపల్లి వైపు వెళుతుంటే కుడి చేతివైపున రోడ్డుని తవ్వేసి హాట్‌మిక్స్ చర్ పోసి అలా వదిలేసి వారాలు గడుస్తున్నది. ఇంతవరకూ దాని ప్రగతి లేదు. గ్రామ పంచాయతీ వారి పైపులైన్లు, విద్యుత్ శాఖ వారి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ఆటంకంగా మారాయి. అవన్నీ సరిచేస్తేనే తప్ప ఈ పోర్షన్‌లో డివైడర్ -సెంట్రల్ లైటింగ్-డ్రైనేజ్ పనులు ముందుకు సాగవు.

**నిధుల సర్దుబాట్లలో గందరగోళం :**

పంచాయతీ వారి పైపులు, విద్యుత్‌శాఖ అవసరాలు తీరాలంటే ఇప్పుడు గరిష్ఠంగా రూ.2కోట్ల అదనపు నిధులు కావాలి. ఎలక్ట్రిసిటీ వారేమో తమ సరంజామాని తరలించి మళ్ళీ పునరుద్ధరించాలంటే రూ.1.30కోట్ల అంచనాలు ఇచ్చినట్లు తెలిసింది. అలానే గ్రామ పంచాయతీ వారేమో తమ పనులన్నీ చక్కబెట్టడానికి రూ.50లక్షలు కావాలని నివేదించారు. నిజానికి ఆర్అండ్‌బి వారి తొలి అంచనాల్లో "లంసం ఎమౌంట్స్" అని ఉంటాయి. ఇలాంటి అనుకోని ఖర్చులు ఎదురైనప్పుడు వాటిని వాడతారు. కానీ ఒరిజినల్ ఎస్టిమేషన్‌లోని కేటాయింపులు చాలా తక్కువగా ఉన్నాయి. ఆ డబ్బు చాలదు. అందుకని ఇప్పుడు విద్యుత్-గ్రామ పంచాయతీల వారిచ్చిన రూ.2కోట్ల నిధులు మంజూరైతే తప్ప, తద్వారా ఈ మౌలికసదుపాయాల తరలింపు పూర్తయితే తప్ప, సెంట్రల్ లైటింగ్ పనులు ముందుకు సాగవు. ఈ ప్రతిపాదనలు ఉన్నతాధికారుల వద్ద మూల్గుతున్నాయి. వాటికి మోక్షం వచ్చేదెప్పుడో, ఈ కార్యం సాకారమయ్యేదెప్పుడో అంతా అయోమయం. ఓ పక్కన ఎన్నికలు ముంచుకొస్తున్నాయి. ఈ హడావిడిలో అనుకున్నది అనుకున్నట్లు జరుగుతాయనే నమ్మకం కూడా లేదంటున్నారు. దీనికి తోడు ఆర్అండ్‌బిలో ఈమధ్య వచ్చిన రీఆర్గనైజేషన్ ప్రక్రియ తో పర్యవేక్షించే వారే కరవయ్యారు. దీంతో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యమయిందనే అభిప్రాయాలు కూడా ఉన్నాయి. నాణ్యతా ప్రమాణాల విషయంలో ఏం తేడా జరిగినా, ఈ పనులు ప్రజల మధ్యలో ఉంటాయి. నిత్యం వీటిని గమనిస్తూ ఉంటారు. ఎక్కడ లోపం జరిగినా పాలకులను నిలబెట్టేస్తారు.

# కట్టె కాలే వరకు ఇక్కడే ఉంటాం

(మొదటి పేజీ తరువాయి..)





మండలం కోయచెలక, రేగులచెలక జంట గ్రామల్లో అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ తనతండ్రి హయాంనుండి ఇప్పటివరకు ఖమ్మంను అంటిపెట్టుకుని ఉన్నామని నియోజకవర్గం దాటి నేను కూడా పక్కచూపులు చూడలేదన్నారు. రాజకీయ జీవితంలో ఒడిదొడుకులు అదిగమించి ప్రజాక్షేత్రంలో తనతండ్రి అడుగుజాడల్లో నడుస్తూ అభివృద్ధి ని పరుగులు పెట్టుస్తున్నట్లు స్పష్టంచేశారు. రానున్న రోజుల్లో ఇంతకన్నా అభివృద్ధి చేసిచూపిస్తానని కష్టపడే మనస్తత్వం తండ్రి చూపిన మార్గంలోనే నేర్చుకున్నానని పేర్కొన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ తరహాలో ఆ నియోజకవర్గాల్లో తీసిపోని విధంగా ఇతర జిల్లాలు ఖమ్మంను అనుసరించడం గర్వకారణమన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబర్ మొదటి వారంలో వచ్చే అవకాశం వుందని ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. మొసలి కన్నీరు కార్చేవారిని కనిపెట్టాలని దండాలు పెట్టుకుంటు దగాచేయాడానికి వస్తున్నవారు నాడు ఎక్కడ వున్నారో నిలదీయాలన్నారు. కరోని విపత్కర పరిస్థితులలో కూడా ప్రజలకు మనోధైర్యాన్ని కల్పించానన్నారు. తన ప్రాణాన్ని సైతం లెక్కచేమకుండా ఐసియు లోకి వెళ్ళి రోగుల యోగక్షేమాలు స్వయంగా తెలుసుకుంది అజయ్ ఒక్కడేనని గుర్తుచేశారు. నియోజకవర్గంలోని ఏకైక మండలం రఘునాథపాలెం సింహ భాగాన్ని దృష్టిలో పెట్టుకుని తన హయాంలో ఇప్పటివరకు అన్ని రంగాల్లో రూ.350కోట్ల నిధులు వరదలా పారించి అభివృద్ధికి పెద్దపీట వేశామన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. నియోజకవర్గానికి 1100 మందికి దళితబంధు వస్తే ఒక్క మండలానికే 800 మందిని ఎంపిక చేసిక ఘనత రాష్ట్రంలో ఎక్కడా జరగలేదన్నారు. అమ్మకు అన్నం పెట్టలేనివాడు చిన్నమ్మకు బంగారుగాజులు చేపిస్తా అన్న సామెతగా కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరుపథకాల గ్యారంటీ గ్లోబెల్స్ ప్రచారమని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఇలాంటి పథకాలు ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. ఎలాగు అధికారంలోకి రాలేమన్న కాంక్షతో ప్రజలను మోసగించే ఈ పథకాలు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ కూడా సరిపోదన్నారు. రైతులకు కేవలం మూడుగంటలు ఉచిత విద్యుత్ ఇస్తే సరిపోతుందని పిసిసి ఛీప్ రేవంత్‌రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మవద్దని సియం కేసిఆర్ ప్రభుత్వం చేస్తున్న పథకాలు శ్రీరామరక్ష అని గుర్తు చేశారు. ఖమ్మం నగర పరిధి ఇప్పటికే విస్తరించి మండలాన్ని తాకిందని తద్వారా భూముల రేట్లుసైతం నాలుగురెట్లు పెరిగిందన్నారు. ప్రజలకు పరిపాలన అందుబాటులో వుండాలనే ఉద్దేశ్యంతో రఘనాథపాలెం కొత్తమండలం అయినప్పటికి అన్ని ప్రభుత్వ కార్యలయాలు ఒకే గూడు కిందకి తీసుకువచ్చామన్నారు. 75 ఏళ్లలో ఖమ్మం నియోజకవర్గానికి ప్రప్రథమంగా సియం కేసీఆర్ మంత్రి వర్గంలో తనకు మంత్రా పదవి రావడం వల్లే ఇంత అభివృద్ది జరిగిందన్నారు. మండలంలో సిమెంట్ రోడ్లకోసం ఎన్ఆర్ఇజియస్ నిధులు సుడా నిధులు యస్‌డియఫ్ నిధులు ట్రాన్స్‌కో నిదులు డొంకరోడ్లకు, హైమాస్ట్ వీధిలైట్లకు కలిపి మొత్తం ఇప్పటివరకు 350 కోట్లు ఖర్చుపెట్టి అభివృద్ధిని కళ్ళకు కట్టినట్లు చేసి చూపెట్టిమన్నారు. తొలుత మంత్రి ఈ రెండు గ్రామాల్లో సిసి రోడ్లు డొంకరోడ్లు హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. ఈ సభలో సర్పంచ్‌లు మాదంశెట్టి హరిప్రసాద్, కొర్లపాటి రామారావు, ఎంపిపి భూక్య గౌరి,వైస్ ఎంపిపి గుత్తా రవి, ఎంపిటిసి బలుసుపాటి సుజాత, ఉపసర్పంచ్‌లు నున్న వెంకటేశ్వర్లు, చెరుకూరిపూర్ణ, మాజీ మార్కెట్ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ లు మద్దినేని వెంకటరమణ, పిన్ని కోటేశ్వర్రావు, మందడపు నరసాంహారావు, కొంటెముక్కల వెంకటేశ్వర్లు శివాయిగూడెం సర్పంచ్ చెరుకూరి ప్రదీప్ సుడా డైరెక్టర్ కుతుంబాక నరేష్ నాయకులు నున్న శ్రీనివాస్‌రావు , కుర్రా భాస్కర్‌రావు, బలుసుపాటి నాగేశ్వర్రావు, మందడపు సుధాకర్ ఆత్మఛైర్మన్ లక్ష్మణ్‌నాయక్, తోట వెంకటేశ్వర్లు, చెరుకూరి భిక్షమయ్య, దొంతు సత్య నారాయణ, చెన్నబోయిన సైదులు, గుడిపుడి రామారావు పాల్గొన్నారు.

# బై..బై... గణేశా..

(మొదటి పేజీ తరువాయి..)

ఏర్పాటు చేసిన స్టేజి పై నుంచి నాయకులు విగ్రహాలకు కొబ్బరికాయలు కొట్టి పూలమాలలు వేసి వీడ్కోలు పలికారు. పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. అనంతరం కొత్తగూడెం ఎంజీరోడ్ మీదుగా విగ్రహాల న్నింటినీ లక్ష్మీదేవిపల్లి, ఇల్లెందు క్రాస్‌రోడ్, పాల్వంచ మీదుగా భద్రాచలం గోదావరి నదికి తరలించి అక్కడ విగ్రహాలను నిమజ్జనం చేశారు.

# గోదావరిలో ముగ్గురి గల్లంతు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

గణపతి నిమజ్జనాల సందర్భంగా శ్రీసీతారామచంద్రస్వామి వారి పుణ్యక్షేత్రమైన భద్రాద్రికి వందలాది సంఖ్యలో గణనాధుడు పవిత్ర గోదావరి నది తీరానికి నిమజ్జనం నిమిత్తం గురువారం చేరుకున్నారు. అయితే ఇట్టి గణనాధుల నిమజ్జనానికి పోలీసు అధికారులు భారీ ఎత్తున భద్రత ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసిన గణనాధులను గోదావరి కరకట్ట వద్దనే నిలువరించి భారీ క్రెయిన్‌ల సహాయంతో గోదావరి నది గర్భంలోనికి ఏర్పాటు చేసిన ప్రత్యేక లాంఛీల వద్దకు చేరారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గణనాధుడిని నిమజ్జనం నిమిత్తం అధికారులకు అప్పజెప్పిన అనంతరం స్నానఘట్టాలలో పుణ్యస్నానం ఆచరించి శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని వెనుతిరుగుతున్నారు. ఇదే తరుణంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా టేకులమండపంలోని వీర్య తండాలో ఏర్పాటు చేసిన గణనాధుడిని నిమజ్జనం నిమిత్తం భద్రాచలానికి 20 మంది కమిటీ సభ్యులు తీసుకుని వచ్చి నిమజ్జనం అనంతరం గోదావరి పుణ్యస్నానం ఆచరించడానికి స్నానఘట్టాలకు చేరుకున్నారు. ఈ కమిటీ సభ్యుల్లోని బానోత్ రామ్‌చరణ్, బానోత్ గణేష్ అనే సభ్యులు ప్రమాదవశాత్తు గోదావరి నదిలో కొట్టుకుపోతుండగా సమీపంలో ఉన్న గజ ఈతగాళ్ళు గమనించి హుటాహుటిన గోదావరిలోనికి దిగి కాపాడడానికి ప్రయత్నించగా ఇట్టి పరిస్థితిని గమనించిన పోలీసు అధికారులు, ఎన్‌డీఆర్ఎఫ్ సభ్యులు సంఘటన ప్రదేశానికి చేరుకుని ఇద్దరు వ్యక్తులను కాపాడారు. ఈ సాహోసోపేతమైన ప్రయత్నం చేసినా సిబ్బందిని పై స్థాయి అధికారులు, పట్టణ ప్రజలు ప్రశంసలతో ముంచెత్తారు. నిమజ్జనాలలో అపశృతి జరగకుండా నిలువరించడంలో సఫలీకృతం అయ్యామని అనుకునే సమయంలో ఇదే కమిటీకు చెందిన 14 సంవత్సరాల లాకావత్ గణేష్ అనే బాలుడు కనిపించడం లేదని కమిటీ సభ్యులు తెలపగా .. బాలుడు అదృశ్యమయ్యాడా .. లేక గోదావరి వరద ప్రవాహంలో కొట్టుకుపోయాడా అనే అనుమానాలతో పోలీసు, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు గోదావరి పరివాహక ప్రాంతం మొత్తం గాలించారు. ఎటువంటి ఆచూకీ లభించకపోవడంతో అనుమానాస్పదంగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలియజేశారు.

# భద్రాద్రి జిల్లా స్థాయిలో నవోదయ మోడల్ పరీక్ష

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బ్రిలియంట్ నవోదయ కోచింగ్ వారి ఆధ్వర్యంలో ఈ సంవత్సరం కూడా 2023-2024 సంవత్సరంలో జరగబోయే నవోదయ మెయిన్ పరీక్ష వ్రాయబోయే విద్యార్థులకు పరీక్షపై అవగాహన కల్పించుటకు ఈ నవోదయ మోడల్ పరీక్షను సారపాక బ్రిలియంట్ నవోదయ కోచింగ్ వారు అక్టోబర్ 1న ఆదివారం ఉదయం 9:30 నిమిషాలకు బ్రిలియంట్ స్కూల్ నందు నిర్వహించనున్నట్లు బ్రిలియంట్ నోవదయ కోచింగ్ చైర్మన్ బిఎన్ఆర్ ఒక ప్రకటనలో తెలిపారు. మెంటల్ ఎబిలిటీ, మ్యాథ్స్, లాంగ్వేజ్‌పై ఈ మోడల్ పరీక్ష ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రైవేట్, గవర్నమెంట్ స్కూలలో 5వ తరగతి చదువుతున్న తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ పరీక్షలో మొదటి రెండు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వనున్నట్లు బిఎన్ఆర్ తెలియజేశారు. నవదోయ మోడల్ పరీక్ష వ్రాయబోయే విద్యార్థులు ఒక్కరోజు ముందుగా తమ పేర్లను బ్రిలియంట్ స్కూల్ నందు నమోదు చేసుకోగలరని, పూర్తి వివరాలకు 9866283566, 7675040619 నెంబర్లకు సంప్రదించగలరని తెలిపారు.

# గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**-నిందితుల నుంచి రూ.10 లక్షల విలువ చేసే 44.825 కేజీల గంజాయి స్వాధీనం**
**-గంజాయి, కారు, మొబైల్ ఫోన్లు స్వాధీనం -వివరాలు వెల్లడించిన ఖమ్మం రూరల్ ఏసిపి బస్వారెడ్డి**



*ఖమ్మం రూరల్, ~ ప్రభాత వార్త*

పోలీసుల తనిఖీలో గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఎసిపి బస్వారెడ్డి తెలిపారు. కేసు వివరాలు ఆయన వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం సాయంత్రం ఖమ్మం రూరల్ సిఐ రాజిరెడ్డి పర్యవేక్షణలో ముదిగొండ ఎస్ఐ తన సిబ్బందితో ముదిగొండ పోలీసు స్టేషన్ పరిధిలోని వ్లలభి గ్రామశివారులో ఏర్పాటు చేసిన రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేపట్టినట్టు రూరల్ ఎసిపి బస్వారెడ్డి తెలిపారు. అనుమానాస్పదంగా కనిపించిన సిజి 04 కెజె2786 నెంబర్ గల మారుతి కారును తనిఖీ చేస్తుండగా కారులో ఇద్దరు వ్యక్తులు పారిపోయేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని పట్టుకుని కారును సోదా చేయగా 44. 825 కేజీల ఎండు గంజాయి అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. దీని విలువ రూ. 10 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. గంజాయితో పాటు కారు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించినట్టు తెలిపారు. నిందితులను విచారించగా అధిక ధరలకు విక్రయించేందుకు చింతూరు నుంచఇ వరంగల్‌కు గంజాయిని రవాణా చేస్తున్నట్లు నిందితులు తెలిపారని అన్నారు. ప్రధాన రహదారల వెంట పోలీసు చెక్‌పోస్టుల్లో ముమ్మరంగార తనిఖీలు కొనసాగుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ, గంద్రాయి మీదుగా వల్లభి నుంచి వరంగల్ జిల్లాకు వెళ్లేందుకు ప్రణాళికతో బయలుదేరిన నిందితులను ఖమ్మం జిల్లా చెక్‌పోస్టు వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. నిందితులపై ముదిగొండ పోలీసు స్టేషన్‌లో ఎన్‌డిపిఎస్ యాక్టు కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించినట్లు తెలిపారు. నిందితులు వంత బలరామ్ మల్కన్‌గిరి జిల్లా, చింతకుంట మండలం, రోస్యగూడ గ్రామం ఒడిశా రాష్ట్రం, మరోనిందితుడు కులదీప్ కిశోర్ అల్లూరి సీతారామరాజు జిల్లా. వైరామవరం మండలం, పాలగడ్డ గ్రామమని తెలిపారు.

# గణేష్ నిమజ్జనంలో అపశృతి-చేతిలో బాంబు పేలి గాయాలు



*కొణిజర్ల,సెప్టెంబర్28,ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన కొణిజర్లలోని గణేష్ నిమజ్జనం సందర్భంగా గురువారం అపశృతి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం మండల కేంద్రమైన కొణిజర్లకు చెందిన రాయల నాగయ్య గణేష్ నిమజ్జనం సందర్భంగా గణనాధుని నిమజ్జనానికి తరలిస్తున్న సందర్భంలో చేతిలో బాంబు పేలి నాగయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. చేతిలో బాంబు పేలడంతో నాగయ్య చేతి మూడు వేళ్ళకు తీవ్ర గాయాలు కాగా మరో వేలు పాక్షికంగా దెబ్బతినడంతో తీవ్ర రక్తస్రావం అయింది. వెంటనే గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు హుటాహుటిన స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా వేళ్ళకు సంబంధించిన వైద్యసేవలు ఖమ్మంలో కూడా లేకపోవడంతో హైదరాబాద్ యశోద హాస్పిటల్‌కు తరలించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎంతో ఆనంద ఉత్సాహాలతో గణనాధుని నిమజ్జనం చేసి సంతోషంగా గడుపుదాం అనుకున్నా తరుణంలో ఈ సంఘటన చోటు చేసుకోవడంతో ఉత్సాహ కమిటీ సభ్యులు, గ్రామస్థులు ఆవేదనకు గురయ్యారు.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం





*కొణిజర్ల,సెప్టెంబర్28,ప్రబాతవార్త:*

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం కోరుతూ సిఐటియు రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కొణిజర్ల మండలంలో గురువారం ఆశా వర్కర్ల స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు టెంట్ వేసుకొని సమ్మె ప్రారంభించారు. ఈ సమ్మెకు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు అనుమోలు రామారావులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. 18 సంవత్సరాలుగా ఆశా వర్కర్లు తమ విధులను బాధ్యతగా నిర్వహిస్తూ ఉన్నారని, గ్రామాల్లో అన్ని రకాల వ్యాధులను గుర్తించి వారికి మందులను పంపిణి చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. అయినా పనికి తగ్గ పారితోషికమని చెప్పి కొన్ని రకాల పనులకు పారితోషికం ఇవ్వకపోగా ప్రభుత్వ హాసినపటల్ డెలివరీలు ఉండాలని షరతులు విధిస్తున్నారని, ప్రభుత్వాలు ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ఆశా వర్కర్లకు ఫిక్స్‌డు వేతనాలు అందించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పనిభారం తగ్గించాలని, కరోనా సమయంలో ఇచ్చిన స్పెషల్ అలవెన్స్ రూ.16వేలు వెంటనే విడుదల చేయాలని, అన్ని రకాల రిజిస్టర్లను ప్రభుత్వం ప్రింట్ చేసి అందించాలని, నాణ్యమైన యూనిఫామ్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయిబి, రమణ, కృష్ణవేణి, సుజాత, ధనలక్ష్మి, నాగరత్నం, సునీత, దేవమణి, కుమారి, పద్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ఎంపిడిఓ ఆఫీస్ అటెండర్ మృతి



*కల్లూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*

కల్లూరు ఎంపిడిఓ ఆఫీస్‌లో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న కొంగల సుదర్శనం (35) మృతిచెందారు. ఆయన స్వగ్రామమైన వైరా మండలం, గండగలపాడు గ్రామంలో సుదర్శనం మృతిచెందారు.

### గణేష్ నిమజ్జనంలో అపశృతి

**- డ్యాన్స్ చేస్తూ గుండెపోటుతో వ్యక్తి మృతి**



*పెనుబల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*

పెనుబల్లి మండలంలో వినాయకుని నిమజ్జనంలో అపశృతి చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. మండల పరిధిలోని పాత కారాయిగూడెంలో నిర్వహిస్తున్న గణేష్ నిమజ్జన కార్యక్రమంలో భాగంగా డ్యాన్ చేస్తూ దూదిపాళ్ళ సత్యనారాయణ (50) అనే వ్యక్తి గుండెపోటుకు గురికావడంతో చికిత్స నిమిత్తం తిరువూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. సత్యనారాయణ మృతితో పాత కారాయిగూడెంలో విషాదం అలుముకుంది.

### ఏఐటియుసి జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన బిజి.క్లెమెంట్

*కొణిజర్ల,సెప్టెంబర్28,ప్రబాతవార్త:*



ఈ నెల25,26,27 తేదీల్లో తమిళనాడు రాష్ట్రంలోని తిరువల్లూరులో జరిగిన ఏఐటియుసి జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్రం నుండి మరొకరికి చోటు లభించింది. ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కొనసాగుతున్న ఖమ్మం జిల్లాకు చెందిన బిజి.క్లెమెంట్‌ను జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవ ఎన్నిక చేయడం జరిగింది. బిజి.క్లెమెంట్ విద్యార్ధిగా ఉన్న సమయంలో 1977వ సంవత్సరంలో అఖిల భారత విద్యార్ధి సమైక్య(ఏఐఎస్ఎఫ్) ద్వారా వామపక్ష రాజకీయాలకు ఆకర్షితుడై వివిధ దశల్లో పోరాటాలకు నాయకత్వం వహించి అంచెలంచెలుగా ఎదిగారు. అనంతరం భారతదేశంలోనే మొట్టమొదటిగా ఆవిర్భవించిన ఏఐటియుసిలో 1990వ దశకంలో చేరారు. కార్మిక వరనగ పోరాటంలో అనేక పోరాటాలను రూపకల్పన చేయడంతో ఆయన 2010వ సంవత్సరంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా, తదనంతరం ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2010 నుండి రాష్ట్ర సమితిలో కొనసాగుతున్న బిజి.క్లెమెంట్ తొలిసారిగా జాతీయ కౌన్సిల్‌లోకి అడుగుపెట్టడం జరిగింది. అనేక కార్మిక వర్గ పోరాటాలకు నాయకత్వం వహించిన బిజి.క్లెమెంట్‌ను ఖమ్మం నగర ప్రజలు రెండుసార్లు కార్పొరేటర్‌గా గెలిపించుకోవడం జరిగింది. దాదాపు మూడు దశాబ్దాలుగా కార్మిక రంగంలో పనిచేస్తున్న ఆయన ఎన్నిక పట్ల ఏఐటియుసి మాజీ, జాతీయ కౌన్సిల్ సభ్యులు పోటు ప్రసాద్ అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర కారనయదర్శి సింగు నర్సింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు.

### వినాయక చవితి వేడుకల్లో అన్నదానం

*నడిగూడెం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త*

వినాయకచవితి వేడుకల్లో బృందావనపురం గ్రామంలో శ్రీ రామాలయ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టా రమేష్‌గౌడ్, గోలిసునిత వెంకటేశ్వర్లు తదితరులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# మేమెంతో మాకు అన్ని సీట్లు కెటాయించాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్) సెప్టెంబరు28 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు మాదిగలను చిన్న చూపు చూస్తున్నాయని తమను వాడుకొని వదిలి వేస్తున్నారని అన్నిపార్టీలకు జెండాలు మోయడం దర్నాలు చెయ్యడం ఓటుగా మారడం తప్ప మా జీవితాలలో వెలుగులునింపడంలేదని తాము కోరుకునేది జనాబాలో తామెంతో అ స్థాయిలోనే ఈ సారి జరిగే అసెంబ్లీ ఎన్నికలో అన్నిపార్టీలు సీట్లు కెటాయించాలని జిల్లా యంఆర్‌పిఎస్ టిఎస్ జిల్లా అద్యక్షుడు దళిత రత్న కొంద్రు ఎల్లయ్య డిమాండ్ చేశాడు.గురువారం కెటిఆర్ కాలనీజరిగిన సమావేశంలో మాట్లాడుతూ తాము 19శాతంగా ఉన్నామని అదే జనాబా ప్రాతిపదికగా ఎమ్మెల్యేసీట్లు కెటాయించాలని కోరాడు .ఎస్‌సి వర్గీకరణవిషయంలో కూడా మోసం చేస్తున్నారని బిజెపి అదికారంలోకివచ్చిన 100రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని చెప్పి మాదిగలను మోసం చేసిందని తమకు అనుకూలమైన అన్నింటిని అమోదించు కుంటుందని చివరికి వారంరోజులక్రితం మహిళా బిల్లును కూడా అమోదిం చుకున్న బిజెపికి తమ పట్ల కనీస సానుభూతి కూడా చూపడంలేదని కాని దళితుల ఓట్లుమాత్రం అన్ని పార్టీలకు కావాలి. మాదిగల డిమాండ్ అయిన వర్గీకరణమాత్రం ఈపార్టీలు దోబూచులాడుతున్నాయని ఈ ఎన్నికల్లో తమ సత్తాఏమిటి అన్ని పార్టీలకు రుచి చూపిస్తామని తాము ఈ సారి కీలకంగా మారబోతున్నామని అన్నారు. అన్నిపార్టీలు కేంద్రంపై వత్తిడి తేవాలని అలాగే ఇచ్చిన మాటప్రకారం బిజెపి ఎస్‌సిలను ఎబిసిడిగా వర్గీకరణ బిల్లును పార్లమెంటులో అమోదింప చెయ్యాలని డిమాండ్ చేశాడు. ఈ సమావేశంలో దర్మారపుఎలెందర్,పులి శ్రీను,దేవి ఉపేందర్,శ్రీను పాల్గొన్నారు.




## కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి : సీపీయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



గత కొన్ని రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు మధ్యాహ్న భోజన కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీపీయం పార్టీ భద్రాచలం నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కార్మికులు సమ్మె చేస్తున్న సమ్మె శిబిరాలను సందర్శించి ఆయన మాట్లాడుతూ .. కార్మికులంతా తమ డిమాండ్ల కోసం సమ్మె బాట పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపడం లేదని, నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఆయన దుయ్యబట్టారు. కార్మికులు డిమాండ్ చేస్తున్న కోరికలను, సౌకర్యాలను వారికి కల్పించాలని, కార్మిక హక్కులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులు చేసే పోరాటానికి సీపీయం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మర్మం చంద్రయ్య, కొమరం చంటి, నిమ్మల మధు, తదితరులు పాల్గొన్నారు.

## సోయం భద్రయ్య ఆశయాలను కొనసాగించాలి

### -కారం పుల్లయ్య పిలుపు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మారాయిగూడెం మాజీ సర్పంచ్ సీపీయం పార్టీ నాయకుడు సోయం భద్రయ్య ఆశయాలను కొనసాగించాలని సీపీయం పార్టీ నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని భీమవరం గ్రామంలో సోయం భద్రయ్య ప్రథమ వర్ధంతి సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా కారం పుల్లయ్య పాల్గొని మాట్లాడుతూ .. ఉమ్మడి మారాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని అనేక అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్ళిన నాయకుడు సోయం భద్రయ్య అని కొనియాడారు. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలకు సాగు, త్రాగునీరు, విద్యుత్ అందించడానికి సీపీయం పార్టీతో కలిసి అనేక పోరాటాలు నిర్వహించడని ఆయన గుర్తుచేశారు. భద్రయ్య ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోయం జోగారావు, నిమ్మల మధు, సోయం శేషారావు, సోయం వెంకటరమణ, సోడి వీరస్వామి, సోందె కామమ్మ, మచ్చా బాబురావు, తదితరులు పాల్గొన్నారు.




## గోవిందాపురంలో రూ.22,500లకు చేరిన లడ్డూపాట

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



పర్ణశాల గ్రామపంచాయతీ గోవిందాపురం గ్రామంలో గణేష్ మండపం వద్ద గురువారం నిర్వహించిన లడ్డూ వేలంపాటను రూ.22,500లకు కుర్సం నాగేశ్వరరావు అనే భక్తుడు హెచ్చుపాటదారుడిగా నిలిచి లడ్డూను స్వాధీనం చేసుకున్నాడు. అలాగే మండల పరిధిలోని పెద్దనల్లబెల్లి గ్రామంలోని పద్మనాభగుంపులో నిర్వహించిన గణనాథుడి లడ్డూ వేలంపాట రూ.18,201లకు మట్టా సురేష్ అనే భక్తుడు హెచ్చుపాటదారుడిగా నిలిచి స్వామి వారి లడ్డూను సొంతం చేసుకున్నారు. గతంలో కంటే వినాయకుడి లడ్డూ హెచ్చుపాట వచ్చినట్లు మండప నిర్వాహకులు తెలిపారు. గణనాథుడి లడ్డూను సొంతం చేసుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని పాటదారులు అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

## అనారోగ్యంతో ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని ములకపాడు గ్రామానికి చెందిన తుర్రం సరోజిని (27) అనే ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మహిళ గురువారం అనారోగ్యంతో మృతిచెందింది. మృతురాలు సరోజిని గత రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతూ వాంతులు, విరోచనాలు అవ్వడంతో లక్ష్మీనగరం గ్రామంలోని ఒక ఆర్ఎంపీ వైద్యుడి వద్ద చికిత్సకు వెళ్ళింది. అక్కడ చికిత్స నిర్వహిస్తుండగా సరోజిని ఆరోగ్యం విషమించడంతో భద్రాచలం తరలించాలని ఆర్ఎంపీ వైద్యుడు కుటుంబసభ్యులకు తెలపగా భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా సరోజిని మృతిచెందిందని వైద్యులు కుటుంబసభ్యులకు తెలిపారు. మృతురాలు సరోజినికి భర్త, ఒక కుమారుడు ఉన్నారు.

**-ఆర్ఎంపీ వైద్యుడి నిర్లక్ష్యం వల్లే సరోజిని మృతి**

లక్ష్మీనగరంలోని ఆర్ఎంపీ వైద్యుడి వైద్యం వికటించి సరోజిని మృతిచెందిందని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీ వైద్యుడి వద్దకు వెళ్ళి కుటుంబసభ్యులు నిలదీశారు. కేవలం ఆర్ఎంపీ వైద్యం వల్లే తమ కుటుంబసభ్యురాలును పోగొట్టుకున్నట్లు వారు గట్టిగా నిలదీశారు.

## ప్రభుత్వ గిరిజన బీఈడీ కళాశాలలో వంద శాతం ఉత్తీర్ణత

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలం ఐటీడీఏ, గిరిజన సంక్షేమ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న గిరిజన బీఈడీ కళాశాలలో 2022-24 విద్యాసంవత్సరం విద్యార్థులు రెండోవ సెమిస్టర్ నందు వంద శాతం ఉత్తీర్ణత పొంది యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బి.కోదండరాం తెలియజేశారు. కాకతీయ యూనివర్సిటీ నిర్వహించిన బీఈడీ రెండోవ సెమిస్టరు పరీక్షకి మొత్తం 94 మంది విద్యార్థులు హాజరు అయ్యారని, వీరిలో 35 మంది డిస్టింక్షన్‌లోనూ, 50 మంది ఫస్ట్ క్లాసులోనూ, 9 మంది సెకండ్ క్లాస్‌లో ఉత్తీర్ణత పొందినట్లు తెలియజేశారు. కళాశాల అత్యుత్తమ వనరులతో నిర్వహించబడడం వల్లనే ఈ ఫలితాలు సాధ్యం అవుతున్నాయని, అందుకు సహకరిస్తున్న గౌరవ ప్రాజెక్టు అధికారి, ఉన్నతాధికారులకు కళాశాల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. కళాశాల విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించడం పట్ల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బి.కోదండరాం కళాశాల సిబ్బందిని, విద్యార్థులను అభినందించారు.

## శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని పాండవబస్తిలోని శ్రీ కృష్ణ దేవస్థానంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంకి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఎస్ఐ రాజ్‌కుమార్, బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని, ఏఎస్ఐ సత్యనారాయణ గణేషుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కమిటీ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కుమ్మరపల్లి నాగరాజు, బర్ల ముత్యం, బయ్యన శ్రీను,పాల్గొన్నారు.

## సరోజినీ వృద్ధాశ్రమంలో కలాఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



మిలాదున్ నబి ప్రవక్త మొహమ్మద్ జన్మదినాన్ని పురస్కరించుకొని అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాచలంలోని సరోజిని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ అధ్యక్షులు మస్తాన్ మాట్లాడుతూ.. ఆరేబియా ప్రాంతంలో జన్మించినటువంటి మానవ మహోపకారి ప్రవక్త మహమ్మద్ అని అన్నారు. మూఢాచారాలు, వ్యభిచారం, మద్యపానం, భ్రూణ హత్యలు, రాజ్యమేలుతున్నటువంటి ఆ రోజుల్లో మరి మానవులను మంచి వైపుకు ఆహ్వానిస్తూ దురాచారాలను ఖండిస్తూ మానవులకు రుజుమార్గాన్ని చూపించినటువంటి మహా మేధావి ప్రవక్త అని అన్నారు. అజ్ఞానందకారంలో ఉన్నటువంటి ప్రజలను జ్ఞానం వైపు పిలుస్తూ మంచిని బోధించారని, మానవులంతా ఒక్కటే అని ప్రపంచానికి చాటి చెప్పారు. మనుషులలో తారతమ్యాలు హెచ్చుతగ్గులు లేవని మనుషులంతా ఒక్కటే అని, అందరూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఉద్ఘటించారని, నల్ల జాతి వారిని హీనులుగా చూసే అప్పటి ఆరేబియా సర్దారులను పూటకిస్తూ నల్ల జాతి వానికి తెల్ల జాతి వానిపై తెల్ల జాతి వానికి నల్ల జాతి వానిపై ఎటువంటి ఆధిపత్యం లేదని, అందరూ సమానమే అని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆర్గనైజర్స్ మస్తాన్, ఉస్మాన్, ఇమామ్, ఖయ్యూం పాషా, జాని, జవిద్, ఇలామి బాక్షి, సొందుమియ, 4వ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పాషా, ఉపాధ్యక్షులు మహబూబ్, బీఆర్ఎస్ పార్టీ భద్రాచల మండల ఉపాధ్యక్షులు నవాబ్, 1వ వార్డు సభ్యులు మామిళ్ళ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ పోరాట వారసత్వాన్ని అందిపుచ్చుకోవాలి

### -సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

దేశ స్వాతంత్ర్యం కోసం చిరుప్రాయంలోనే ఉరికంభం ఎక్కిన త్యాగధనుడు, విప్లవ వీరుడు భగత్ సింగ్ పోరాట వారసత్వాన్ని అందిపుచ్చుకోవాలని, నేడు దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం సాగించాలని, మతోన్మాద రాజకీయాలను కూకటి వేళ్ళతో సమూలంగా నాశనం చేయాలని, అదే భగత్ సింగ్‌కు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. సర్దార్ భగత్ సింగ్ 116వ జయంతి సందర్భంగా భద్రాచలం పట్టణం పాత మార్కెట్ సెంటర్ నందు భగత్ సింగ్ విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు బి.వెంకటరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో గడ్డం స్వామి మాట్లాడుతూ.. మతం పేరుతో రాజకీయాలు నడిపే సంఘాలు, పార్టీలు నేడు భగత్ సింగ్ మా వాడు అని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. వలసవాదంలాగే మతతత్వం సైతం ప్రజలకు పెద్ద శత్రువు అని నినదించిన నాయకుడు సర్దార్ భగత్ సింగ్ అని అన్నారు. నేడు మత రాజకీయాలపై పాలన సాగిస్తున్న బిజెపీ ప్రజల మధ్య ఐక్యత చీల్చి మత విభజన సృష్టిస్తుందని, మతోన్మాద రాజకీయాల నుండి ప్రజలను రక్షించడమే నేడు మన ముందున్న కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు యు.జ్యోతి, జి.లక్ష్మీకాంత్, ఎన్.నాగరాజు, పార్టీ నాయకులు కె.సత్య, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నాలుగో రోజుకు చేరుకున్న ఆశా వర్కర్ల సమ్మె

సైదాపూర్, ప్రభాత వార్త:



వెన్కెపల్లి - సైదాపూర్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో ఆశా వర్కర్లు చెవిలో పువ్వులు పెట్టుకుని వినూత్న నిరసన నాలుగు రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల మండల అధ్యక్షురాలు గుంటి పద్మ మాట్లా డుతూ... మా డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించే దాకా మా సమ్మె కొనసాగిస్తామని, తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే విధంగా చూడాలని అన్నారు. గురువారం నిరవధిక సమ్మెలో భాగంగా నాలుగవ రోజు సైదాపూర్ మండల కొత్త బస్టాండ్ ఆవరణలో ఆశా వర్కర్లు సమ్మె కార్యక్రమాన్ని నిర్వహించారు. నెలకు 18 వేల వేతనం, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత, పిఎఫ్, భీమా సౌకర్యం 5 లక్షలు, ఆశ వర్కర్లకు హెల్త్ కార్డులు, ప్రమాద భీమా బెనిఫిట్స్ ఐదు లక్షలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత వర్తింపజేయాలని, వీటితో కలిపి 18 డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు గుంటి పద్మ, ఎర్రల శ్యామల, బత్తుల సుజాత, జెల్ల సూజాత, రాణి, ఇందిరా, మొలుగు అంజలి, బామండ్ల స్వరూప, అరుణ, మానస, లక్ష్మి, రాజేశ్వరి, కవిత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# వైరల్ వ్యాధుల నివారణకు గ్రామాల్లో ఫాగింగ్ చేయాలి

**- ఎంపిపి మిట్టపల్లి విమల - సుదర్శన్**

మల్యాల, ప్రభాత వార్త:

వాతావరణ పరిస్థితుల మూలంగా ప్రజలు కండ్ల కలక, విష జ్వరాలు వంటి వివిధ రకాల జబ్బులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మల్యాల మండలం ఎంపిపి మిట్టపల్లి విమల - సుదర్శన్ కోరారు. గురువారం మట్లాడుతూ... మండలంలో ప్రస్తుత సీజన్ లో వర్షాలు అకాల వర్షాలు వంటి విపత్తులు జరుగుతున్నందున ప్రజలు వీటి బారి నుండి బయట పడేందుకు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాల్సి న అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా వానాకాలం సీజన్ కనుక ఇంటి ఆవరణలో ఉన్న కుండీలు, కూలర్లతో పాటుగా విడిచిపెట్టిన స్థలాల్లో దాగిన మూలాలను తొలగించి ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుని ఉండాలని అన్నారు. అంతేకాకుండా వర్షాకాలం సీజన్ లో వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలని, ఇప్పటికే కండ్ల కలకతో పాటు వైరస్ వలన జ్వరాలు వ్యాపిస్తున్నాయని వీటి బారి నుండి తప్పించుకునేందుకు ముందస్తుగా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత పాటించాలని అన్నారు. కుండల్లో ఉన్నటువంటి చెత్త ఇంటి ఆవరణలో చెత్తను తొలగించుకుని దోమల నివారణతో పాటు వైరల్ ఇన్ఫెక్షన్ రాకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు వహించాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అందులో భాగంగానే మల్యాల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో దోమల నివారణకి ఫాగింగ్ మిషన్లు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ సీజన్ లో ప్రత్యేకించి అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి చికిత్స పొందాలని అన్ని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి రోజు ఫాగింగ్ చేయాలని ఎంపిపి కోరారు.

## భగత్‌సింగ్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు

**-అర్పించిన భారత్ సురక్ష సమితి నాయకులు**

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



స్థానిక తహశీల్ చౌరస్తా వద్ద భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ భారత యువత గుండెల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపి, బ్రిటిష్ వారి వెన్నులో వణుకు పుట్టించిన విప్లవవీరుడు, అతి చిన్న వయస్సులో ప్రాణాల సైతం తృణప్రాయంగా దేశం కోసం త్యాగం చేసిన గొప్ప స్వాతంత్య్ర సమరయోధుడు భగత్ సింగ్ అని కొనియాడారు. యువత భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు, జిల్లా ప్రధానకార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం, జిల్లాఉపాధ్యాక్షులు వేముల పోచమల్లు, వేముల దేవరాజం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, మ్యాన సుధాకర్, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, కస్తూరి లక్ష్మరెడ్డి, మడిషెట్టి మల్లేశం, వనమాల సత్యనారాయణ, బసెట్టి దుబ్బరాజం, ఎడమల వెంకట్‌రెడ్డి, సిరిపురం గంగారాం, గధసు భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ మండల, పట్టణ అధ్యక్షులకు సన్మానం

జమ్మికుంట, ప్రభాత వార్త:



హుజురాబాద్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన ఎన్ఎస్‌యుఐ మండల, పట్టణ అధ్యక్షులను జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, నూతన అధ్యక్షులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వారి ఎన్నికకు సహకరించి ప్రోత్సహించిన ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బల్మూరి వెంకట్ కి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కసబోజుల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, మైనార్టీ నాయకులు ఎండి. సలీం, కాంగ్రెస్ నాయకులు శంకర్, చిన్నింటి నాగేంద్ర, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షునిగా బొంకూరి కుమార్ నియామకం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షునిగా భీంపల్లి గ్రామానికి చెందిన బొంకూరి కుమార్‌ను ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ నియమించారు. ఈ సందర్భంగా బొంకూరి కుమార్ మాట్ల డుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా నియమించినందుకు బల్మూరి వెంకట్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో విద్యార్థుల పక్షాన ఉంటూ వారి సమస్యలపై పోరాడుతూ వారికి అండగా ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తన నియమకానికి సహకరించిన కమలాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుండవు చరణ్ పటేల్, హన్మకొండ జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు సతీష్, ఎన్ఎస్‌యుఐ హుజు రాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు హనుమాన్ ప్రసాద్ కి, హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి కిరణ్, టిపిసిసి సభ్యులు కర్ర భగవాన్ రెడ్డికి, ఓబిసి రాష్ట్ర నాయకులు తవుటం రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేశిని ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా హుజురాబాద్ కో కో ఆర్డినేటర్ వాసాల శ్రీనివాస్, భీంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు కుక్కల ఓదెలు కి, వివిధ గ్రామాల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు, అనుబంధ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మధిర



## సిసి రోడ్డు ప్రారంభించిన ఎంపిపి



బోనకల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

రావినూతల గ్రామంలోని ఎస్టీ కాలనీలో మండల పరిషత్ నిధుల ద్వారా మంజూరైన సిసిరోడ్డు పనులను బోనకల్ ఎంపిపి కంకణాల సౌభాగ్యం గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రావినూతల ఎంపిటిసి కందిమల్ల రాధ, రైతుసంఘం నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి గండు సైతులు, మాజీ సర్పంచ్ గుగులోత్ పంతులు, మాజీ ఎంపిటిసి తాళ్లూరి బాబు, ఒకటో వార్డు సభ్యుడు లావూరి వెంకటేశ్వర్లు ఆర్ఎంపి అసోసియేషన్ నాయకులు కొంగర గోపి, రైతు సంఘం నాయకులు జోయనబోయిన గురవయ్య, పఠాన్ అఫ్జల్, ఐద్వా నాయకులు, గుగులోత్ శారద, టిఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, సిఐటియు నాయకులు గుగులోత్ నరేష్, బానోతు సాదు, బానోతు రావుజ, బానోతు నాగేశ్వరరావు, బి.కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతానికి ఆపరేటర్ మృతి

నడిగూడెం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో విద్యుదాఘాతానికి గురై ఆపరేటర్ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం సంఘటనా పూర్వపరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన నెమ్మాది సుధాకర్ (40) మునగాల మండల రేపాల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. స్వగ్రామమైన తెల్లబెల్లిలో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులో భాగంగా విద్యుత్ సబ్‌స్టేషన్ అధికారుల అనుమతి తీసుకొని విద్యుత్ స్తంభం ఎక్కి గురువారం మరమ్మతులు చేపట్టారు. ప్రమాదవశాత్తు జరిగిన విద్యుదాఘాతానికి సుధాకర్ మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలున్నారు. మృతదేహాన్నిపోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ట్రాన్స్‌కో ఎఇ సైదా గ్రామసర్పంచ్ దేవబత్తిని వెంకటనర్సయ్య, సిబ్బంది సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం మంజూరు చేయించేందుకు కృషి చేస్తామన్నారు.

## మంత్రి ప్రశాంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



రుద్రంగి, ప్రభాత వార్త:

రుద్రంగి మండల మానాల గిరిజనుల తండాలలో గిరిజనుల ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీసంత్ సేవలాల్ మహారాజ్ తీజ్ ఆలయాల, భవన నిర్మాణం కోసం 67 లక్షల రూపాయలు మంజూరు చేసిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చిత్రపటానికి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దెగవత్ తిరుపతి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపిపి గంగం స్వరూప మహేష్, వైస్ ఎంపిపి పిసరి భూమయ్య, గ్రామ సర్పంచ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉమ్మడి మానాల పరిధిలోని 8 గ్రామపంచాయతీలలోని 16 తాండాలకు కలిపి సేవాలాల్ మహారాజ్ ఆలయాల నిర్మాణం కోసం 67 లక్షల రూపాయలు మంజూరు చేసిన మంత్రి ప్రశాంత్ రెడ్డికి సిఎం కేసీఆర్ కు పాలాభిషేకం చేశారు. ఉమ్మడి మానాల అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన చేస్తున్న మంత్రి ప్రశాంత్ రెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఇస్తామని, సాయ శక్తుల పనిచేస్తామని అన్నారు.




# నిమజ్జనానికి పోలీసుల గట్టి బందోబస్తు

**- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు**

**- ఎస్పీ ఆదేశాలతో బందోబస్తును పర్యవేక్షించిన డీఎస్పీ**

*కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*

గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగించుకొని భద్రాచలం గోదావరి నదికి విగ్రహాల నిమజ్జనానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు





కలగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు డీఎస్పీ రెహమాన్ పర్యవేక్షణలో వివిధ ప్రాంతాల నుంచి కొత్తగూడెం, పాల్వంచ మీదుగా భద్రాచలం గోదావరి నదిలో గణేష్ నిమజ్జనానికి వెళ్లే వాహనాలకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేశారు. నిమజ్జనం కోసం వినాయక విగ్రహాలను మంటపాల నుంచి వీలైనంత త్వరగా బయల్దేరి పోలీసులకు సహకరించాలని ఇప్పటికే పోలీసులు సూచనలు చేయడంతో విగ్రహాలన్నీ జిల్లా కేంద్రానికి చేరుకున్నాయి. కొత్తగూడెం త్రీటౌన్ సెంటర్‌లో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక వద్ద వచ్చే వాహనాలు, అదే విధంగా వచ్చిపోయే విగ్రహాలను చూసేందుకు వచ్చే భక్తులతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా సీఐలు, ఎస్సైలు చర్యలు తీసుకున్నారు. గణేష్ శోభాయాత్రలోని వాహనాలు రోడ్డుకు ఒకవైపు వరుసగా ఒక క్రమ పద్ధతిలో వెళ్లాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా రోడ్డుకు అడ్డంగా వాహనాలను నిలపరాదని, డీజేలకు అనుమతి లేదని, సౌండ్ బాక్సులను మాత్రమే వినియోగించాలని, ఎవరైనా డీజేలను వాడితే పోలీసులు అట్టి ఉత్సవ కమిటీలపై కేసు నమోదు చేసి డీజేలను సీజ్ చేయడం జరుగుతుందని పోలీసులు నిబంధనలు విధించడంతో కమిటీ సభ్యులు వాటిని ఫాలో అవుతున్నారు. జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ పర్యవేక్షణలో త్రీటౌన్ సీఐ మురళి, టూటౌన్ సీఐ రమేష్, వన్‌టౌన్ సీఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.



## గణేషులకు పూజలు చేసి వీడ్కోలు పలికిన ఎడవల్లి కృష్ణ

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*



ప్రకాశం స్టేడియంలో నిమజ్జనానికి బయల్దేరిన గణనాథులకు టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగిన శోభాయాత్ర పూజల్లో పాల్గొని పూజలు చేశారు. అనంతరం శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, చావా వీరయ్య చౌదరి, శంకర్ నాయక్, కల్లేపల్లి రాజు, చారీ, కొప్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## గణనాథులకు పూజలు చేసిన రంగాకిరణ్

*కొత్తగూడెం, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*



స్థానిక ప్రకాశం స్టేడియంలో వినాయక నిమజ్జన వీడ్కోలు మహోత్సవం సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమాలను గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ ఉతనసవ కమిటీ గౌరవ అధ్యక్షుడు కంచర్ల చంద్రశేఖర్, డీఎస్పీ రెహమాన్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ, ఆర్డీవో శిరీష, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ టెంపుల్ ఆలయ గణనాథులకు ప్రత్యేక పూజలు చేరశారు. శోభాయాత్రను సూపర్‌బజార్ సెంటర్‌లోని స్టేజ్ వద్దకు తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు గద్దల రమేష్..?

*పాల్వంచ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త*



పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, దంతెలబోర ఎస్‌సి కాలనీ సర్పంచ్ గద్దల రమేష్ బిఆర్ఎస్‌లో చేరబోతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. గద్దల రమేష్ కొద్దికాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్లు సమాచారం, ఇటీవల తన ముఖ్య అనుచరులతో సమావేశమై తన ఆవేదనను వ్యక్తం చేశారని తెలుస్తోంది. మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్ట పడి పని చేస్తున్న నాయకున్ని పాల్వంచ మండలంలో అత్యధికంగా సభ్యత్వాలు నమోదు చేయించి పార్టీ కోసం ఎంతో కష్టపడి మండలంలో 36 గ్రామ పంచాయతీల్లో పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పటికీ పార్టీని నమ్ముకుని ఉన్న ఏకైక కాంగ్రెస్ సర్పంచ్. అపుడు, ఇపుడు పార్టీ కోసం ఎంతో కష్టపడి పని చేసి వ్యక్తి గద్దల రమేష్, తనకు కనీస సమాచారం లేకుండా మండలాధ్యక్షుని పదవి వేరే వ్యక్తిని ఎంపిక చేయడంతో తన అనుచరులు జీర్ణించుకోలేకపోతున్నారని తెలుస్తోంది. త్వరలోనే వెయ్యి మందితో ర్యాలీగా బిఆర్ఎస్‌లోకి తన ముఖ్య అనుచరులతో చేరబోతున్నట్లు సమాచారం.

## శోభాయాత్రలో పాల్గొన్న డీఎస్పీ

*కొత్తగూడెం, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*



గణపతి నిమజ్జనం సందర్భంగా గణేష్ టెంపుల్ నుంచి మొదలైన శోభాయాత్రను డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ప్రారంభించారు. బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ పాల్గొని పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకున్నారు. అన్ని విఘ్నాలు తొలగాలని, నియోజక వర్గానికి మంచి రోజులు కావాలని, ప్రజలకు అంతా శుభాలే కలగాలని కామేష్ వేడుకున్నారు.

## గణపతి పూజల్లో పాల్గొన్న కొత్వాల

*పాల్వంచ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*



గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపు శోభ యాత్రల సందర్భంగా పాల్వంచ పట్టణంలోని పలు ప్రాంతాల్లో జరిగిన పూజల్లో , అన్నదాన కార్యక్రమాల్లో డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. గురువారం ఇందిరా కాలనీలో బిఆర్ఎస్ నాయకులు కుమ్మరికుంట్ల నాగ, నారకట్ల రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో, కెటిపిఎస్ కాలనీ యూత్ బూర్గుల విజయభాస్కర్ ఆధ్వర్యంలో, పాత పాల్వంచలో, రాహుల్‌గాంధీ నగర్‌లో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫిరంగి అప్పారావు, ఠాకూర్ కిరణ్ సింగ్, చింతలచెరువు రమేష్, చైతన్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

*బచ్చన్నపేట, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*



మండలం లోని గంగాపూర్‌లో మృతిచెందిన ఎలికట్టె నర్సింహులు కుటుంబాన్ని గురువారం గ్రామ సర్పంచ్ సుశీలతోపాటు పలువురు సందర్శించి సంతాపం తెలిపారు. ఈసందర్భంగా గ్రామానికిచెందిన ఎడ్ల మధుసూదన్‌రెడ్డి కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థికసాయం అందించి సానుభూతి తెలిపారు. అదేవిధంగా నర్సింహులు మృతిపట్ల కాంగ్రెస్‌పార్టీ నాయకులు జిల్లెల సిద్దారెడ్డి, ఎంపీటీసీ మసూద్, నల్లగోని పుష్పబాలకిషన్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు ఉమాపతి, నాయకులు జ్యోతిభాస్కర్, యూత్‌నాయకులు క్రాంతికుమార్, జిల్లారాములు తదితరులు పాల్గొని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అందచేసిన ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబసభ్యులకు అందచేశారు.

# డబుల్ రోడ్డు కాస్తా సింగల్ రోడ్డయింది

**-ప్రమాదాలకు నిలయంగా మారిన జగన్నాధపురం రహదారి**

**-ఆక్రమణకు గురికావడంతో నిత్యం ప్రమాదాలు**

**-నోటీసులు ఇచ్చిన అధికారులకు తాయిలాలు అందాయా..?**

**-పట్టించుకోని ఆర్అండ్బీ, పంచాయతీ అధికారులు**

*ములకలపల్లి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*



పాల్వంచ-దమ్మపేట ప్రధాన రహదారి ఒకప్పుడు డబుల్రోడ్డుగా కనిపించేది...ఇప్పుడు ఆ ఆనవాళ్లు లేవు...ఎందుకంటే గతంలో డబుల్ రోడ్డుగా ఉన్న పాల్వంచ-దమ్మపేట ప్రధాన రహదారి జగన్నాధపురం వద్ద మాత్రం సింగల్ రోడ్డుగా మారింది. అదేమిటి అనుకుంటున్నారా...అవును నిజమండి..ఇక్కడ రోడ్డును వ్యాపారులు ఆక్రమించేశారు. ఈ విషయం అటు ఆర్అండ్బీ అధికారులతో పాటు ఇటు పంచాయతీ అధికారులకు తెలిసిన విషయమే. ఇంత తతంగం జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ రహదారి కాస్తా సింగల్గా మారి వచ్చిపోయే వాహనాలకు ప్రమాదాలకు నిలయమైంది. రహదారి ఆక్రమణకు గురికావడంతో పాటు వ్యాపారులు అక్రమంగా నిర్మాణాలు చేయడంతో పాటు ఈ ప్రాంతంలో డ్రైనేజీలున్నా వ్యాపారులు వదిలిన మురుగునీరు రోడ్డుపైకి చేరడం, వర్షాకాలంలో ఇక్కడ రహదారి గోతులమయం కావడంతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో పలువురు వాహనదారులు ఆసుపత్రుల పాలవుతున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే వార్త దినపత్రికతో పాటు పలు పత్రికలు ఎన్నిసార్లు కథనాలు రాసినా అధికారుల నుంచి మాత్రం ఎలాంటి స్పందన లేకపోవడంతో ప్రజలు సైతం అధికారుల తీరును విమర్శిస్తున్నారు. రోడ్డును వ్యాపారులు ఆక్రమించడంతో ఇరుకుగా ఉన్న రహదారిపై వచ్చిపోయే వాహనాలు నిత్యం ఏదో ఒక సమయంలో ప్రమాదాలబారిన పడాల్సిన పరిస్థితి ఎదురవుతుండటంతో ఈ ప్రాంత ప్రజలు ఇదేమి గోలరా అంటూ అధికారుల పని తీరుపై విసుపోతున్నారు. గతంలో పంచాయతీ అధికారులు నోటీసులు జారీచేసినా ఆ సమయంలో వ్యాపారులు వచ్చిన వారికి తాయిలాలు అందించి సమస్యను కప్పిపుచ్చారనే ఆరోపణలు సైతం లేకపోలేదు. ఇప్పటికైనా పంచాయతీ ఉన్నతాధికారులు, ఆర్అండ్బీ అధికారులు స్పందించి జగన్నాధపురం గ్రామంలో ఆక్రమణకు గురైన రహదారిని డబుల్ రోడ్డుగా మార్చి ఆక్రమణలకు పాల్పడిన వ్యాపారులపై కఠినచర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.




## గణనాథునికి మాజీ ఎమ్మెల్యే తాటి పూజలు

*ములకలపల్లి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని పూసుగూడెం గ్రామంలో బొడ్రాయి సెంటర్లో ఏర్పాటు చేసిన గణపయ్యకు మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు గురువారం దర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవకమిటీ నిర్వాహకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. తాటి ఉత్సవకమిటీ నిర్వాహకులు, చిన్నారులతో కలిసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఉత్సవకమిటీల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణం

*జూలూరుపాడు, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*



ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైభవంగా స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కల్యాణ మంటపంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక మంటపం వద్ద బుధవారం రాత్రి గణపతి కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గత పది రోజులుగా ప్రత్యేక పూజలు అభిషేకాలు, జ్యోతిర్లింగాచర్చనతో నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు. వేద పండితులు పురాణం శ్రీనివాసశర్మ వేదమంత్రాలతో విఘ్నేశ్వరుడికి సిద్దిబుద్ది మాతలతో కల్యాణాన్ని జరిపించారు. పది మంది దంపతులు పీటలపై కూర్చొని కల్యాణ క్రతువు జరిపించారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల విజయభాస్కర్ దంపతులు, తొండెపు సుబ్బారావు దంపతులు, కొదుమూరి భానుప్రకాష్, కంచర్ల రామారావు, పెండ్యాల మురళి, నగేష్, నరసింహారావు, జగన్నాధం, కురువెళ్ల నరేష్, చిట్లూరి జవహర్, పెండ్యాల ప్రసాదరావు, ఉడత పూర్ణచందర్రావు, వేముల గురునాథం దంపతులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు ఐకమత్యాన్ని పెంచుతాయి

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*



గణేష్ ఉత్సవాలు ఐకమత్యాన్ని పెంచే విధంగా ఉన్నాయని శ్రీనగర్కాలనీ ఎంపీటీసీ, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ అన్నారు. ఎంపీటీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యాగణపతి మంటపం వద్ద 11 రోజుల పాటు స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. గణనాథునికి మేళతాళాలతో ఆటపాటలతో కోలాటం ఆడుతూ ఉప్పొంగిన ఆధ్యాత్మిక ఉత్సాహంతో నేత్రపర్వంగా వీడ్కోలు పలుకుతూ బైబై గణేశా అంటూ గంగమ్మ ఒడికి తరలించారు. ఈ సందర్భంగా కలశాన్ని కొల్లు కొండల్రావు దంపతులు, 11 రోజుల పాటు బొజ్జ గణపయ్య చేతిలో ఉన్న లడ్డూ ప్రసాదాన్ని కొల్లు సంపత్, పావని దంపతులు కైవసం చేసుకుఓగా, పట్టువస్త్రాలను కొల్లు సంతోష్, నాగమణి దంపతులు స్వీకరించారు. ఈ లడ్డూ ప్రసాదాన్ని, కలశంలో ఉన్న నీటిని అందరికీ పంచారు. పూజల్లో సీడీపీవో కనకదుర్గ, భక్తులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల సమ్మెకు ప్రజాపంథా సంఘీభావం

*ములకలపల్లి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*



ములకలపల్లి మండల కేంద్రంలో ఆశావర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని నిర్వహిస్తున్న నిరవదిక సమ్మెకు గురువారం సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కమిటీ ఆధ్వర్యంలో సంపూర్ణ సంఘీభావం తెలిపారు. నిరవధిక సమ్మెలో భాగంగా ఆశాలు చెవిలో పూలు ధరించి వినూత్నంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజాపంథా నాయకులు మాట్లాడుతూ ఆశావర్కర్లు తమ పనులే కాకుండా వెట్టిచాకిరీ చేస్తున్నారని, ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని, వెంటనే వారి సమస్యలను పరిష్కరించకపోతే దశలవారీ ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్, మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ, మండల కమిటీ సభ్యులు నకిరికంటి నాగేశ్వరరావు, శాస్త్రబోయిన వెంకటేశ్వర్లు, ఎర్రగొర్ల రామారావు, బండారు నాగేంద్రబాబు, కీసరి గోపాలరావు, పాయం రాజులు, కీసరి శేఖర్బాబు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా అన్నదాన కార్యక్రమాలు

*చంద్రుగొండ, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*



చంద్రుగొండ మండలంలోని వాడవాడలా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వినాయక మంటపాల వద్ద గత తొమ్మిది రోజులుగా పూజలు అందుకున్న గణనాథులను గురువారం నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా చంద్రుగొండ, రావికంపాడు, గానుగపాడు తదితర గ్రామాల్లో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గణనాథులను ఊరేగించి నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు.

## మద్యాహ్నభోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- పెంచిన వేతనాలు ఏరియర్స్తో సహా చెల్లించాలి**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*



మద్యాహ్న భోజన కార్మికులకు జీవోనంబర్ 8 ప్రకారం పెంచిన వేతనాలు ఏరియర్స్తో చెల్లించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద 9వ రోజు చేరుకున్న మద్యాహ్న భోజన కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు. జీవోనంబర్ 8 ప్రకారం వంట కార్మికులకు పెంచిన రూ.2 వేలు తో కలిసి వేతనాలు రూ.4 వేలు అసెంబ్లీలో ప్రకటించిన తేదీ 15.02.2022 నుంచి ఏరియర్స్తో చెల్లించాలని అన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, కొత్త మెను ప్రకారం రేట్లు పెంచి బడ్జెట్ కేటాయించాలని, వంట సరుకులతో పాటు గ్యాస్ సిలిండర్లు, వంట పాత్రలు, కోడిగుడ్లు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం, గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్రావు, కోళ్లపూడి ప్రవీణ్కుమార్, సత్తేనపల్లి విజయలక్ష్మి, దాసుల పుష్ప, బాధిలా మంగ పాల్గొన్నారు.

## వినాయక శోభాయాత్రలో కొల్లు పద్మ

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:*





వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా జరిగిన నిమజ్జన శోభాయాత్రలో ఎంపీటీసీ కొల్లు పద్మ, ఐసీడీఎస్ సీడీపీవో కనకదుర్గ, మహిళలు పాల్గొన్నారు. స్వామివారి ఊరేగింపును మేళతాళాలతో ఘనంగా నిర్వహించారు.

# ఎమ్మెల్యే, కౌన్సిలర్ల చేతుల్లో ప్రభుత్వ స్థలాలు



**- అర్హులకు ఇళ్ల స్థలాల కంటే అనర్హుల స్థలాలకు పెద్దపీట**

**- 75 గజాల్లో ఇల్లు ఎలా నిర్మిస్తారు.?**

**- రిపోర్టర్లకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి**

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 28 – ప్రభాతవార్త:**

అర్హుల ఇళ్ల స్థలాల కంటే అనర్హుల స్థలాలకు పెద్ద పీట వేస్తున్నారని, ఎమ్మెల్యే, కౌన్సిలర్ల చేతుల్లో స్థలాలు ఉన్నాయని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 75 గజాల్లో ఇళ్లు ఎలా నిర్మిస్తారని, బీఆర్ఎస్ ఎనిక్నకల ముందు ఆడుతున్న హైడ్రామా అని ఆరోపించారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధులు ఎమ్మెల్యే, వారి కుమారుడు కమీషన్లకు భూదందాలు పాల్పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 250 గజాల స్థలం, 5 లక్షల రూపాయలు ఇచ్చి పేదలకు ఇళ్ల నిర్మాణం చేస్తామని అన్నారు. అదే విదంగా జరననలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే, అతని కొడుకు రాఘవ ప్రతీ ఒక్కరి దగనగర రూ.3 లక్షల వరకు కమీషన్స్ తీసుకోవడం , అదే విధంగా బీసీ బందు, దళితబందు అర్హులకు కాకుండా అనర్హులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. మున్సిపల్ చైర్మన్, 36 వార్డుల్లో ఊరిలో లేని వారికి కౌన్సిలర్ల అండదండలతో స్థలాల్లో చాలా మందికి వారి స్వలాభం కోసం డ్రా తీసే టైంకి బాక్సులో వేయడం విచిత్రంగా ఉందని, ఏ రకంగా ప్రజలకు అన్యాయం చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, నూకల రంగారావు, సకినాల వెంకటేశ్వరరావు, జలీల్, చావా వీరయ్య చౌదరి, త్యాగరాజన్, డాక్టర్ శంకర్ నాయక్, పల్లపు వెంకటేశ్వర్లు, బద్ది కిషోర్, కల్లేపల్లి రాజు, సిరంగి శ్రీను, కొప్పుల రమేష్, పాంచాల నాగభూషనం, జక్కుల శ్రీనివాస్, చారీ, శనగ లక్ష్మణ్, సుబ్బారెడ్డి, జరీనా ఉన్నారు.

## కూసనకు కార్మిక రత్న జాతీయ అవార్డు

**కొత్తగూడెం, సెప్టెంబర్ 28 – ప్రభాతవార్త:**

కూసన వీరభద్రంకు కార్మిక రత్న జాతీయ అవార్డుకు ఎంపికైనందుకు టీబీజీకేఎస్ నాయకులు అభినందనలు తెలిపారు. బహుజన సాహిత్య అకాడమీ కార్మిక రత్న జాతీయ అవార్డును బీఆర్ఎస్ అనుబంధ కార్మిక తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం ఎంపికైన సందర్భంగా రామవరంలోని ఏరియా కార్యాలయంలో జరిగిన అభినందన సభలో ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని మాట్లాడారు. వచ్చేనెల 15వ తేదీన న్యూఢిల్లీలో నాల్గవ బహుజన సాహిత్య అకాడమీ వార్షికోత్సవ సభలో ఈ అవార్డును ప్రధానం చేయనున్నారని, 27 రాష్ట్రాల నరుంచి ఎంపిక చేసినటువంటి వారికి ఈ అవార్డులను ప్రధానం చేయనున్నారని, అందులో భాగంగా తెలంగాణ నుంచి ప్రత్యేకించి బొగ్గుపరిశ్రమలో పనిచేస్తున్న కూసనను ఎంపిక చేయడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గోపు కుమారస్వామి, నిమ్మల రాజేశ్వరరావు, చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, ఎస్కే గౌస్, ఎండీ సత్తార్‌పాషా, శనిగరపు కుమార్, అజ్మీరా నరేష్, ఎండీ గౌస్ పాల్గొన్నారు.

## గణేశ్ శోభాయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే

**కొత్తగూడెం, సెప్టెంబర్ 28 – ప్రభాతవార్త:**



కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు విఘ్నాలు తొలగాలని పూజించి గణేష్ శోభాయాత్రను కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో గణేశుడికి ప్రథమ పూజ చేసి, గోదావరిలో నిమజ్జనానికి బయల్దేరిన గణపతి విగ్రహాలను జెండా ఊపి సాగనంపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ బదావత్ శాంతి, నాయకులు కాసుల వెంకట్, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, గణేష్ టెంపుల్ గుడి చైర్మన్ తాటిపల్లి శంకర్‌బాబు, కౌన్సిలర్లు, ఎంపిటీసీలు, కో ఆప్షన్ మెంబర్లు, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, శోభాయాత్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కన్నుల పండువలా గణనాథుడి శోభాయాత్ర

**- స్వాగతం పలికిన కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 28 – ప్రభాతవార్త:**



కొత్తగూడెం పట్టణంలో గణనాథుడి శోభాయాత్ర కన్నుల పండువగా జరిగింది. పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మంటపాల్లో కొలువుదీరిన గణనాథుడిని ఉత్సవ కమిటీలు నిమజ్జనం కోసం భద్రాచలం గోదావరికి తరలిస్తున్న క్రమం లో పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలతో వందలాది విగ్రహాలు వాహనాల్లో తరలి రావడంతో సందడి నెలకొంది. బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వేదికపై నుంచి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సాబీర్‌పాషా ఉత్సవ విగ్రహాలకు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తెచ్చాయని, ప్రజల మధ్య సంబంధాలు మెరుగుపడినాయన్నారు. ఇదే ఆనవాయితీని భవిష్యత్తులో కొనసాగించాలని అన్నారు. కార్యక్రమంలో వై.శ్రీనివాస్‌రెడ్డి, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.



## సెక్యూరిటీ సిబ్బందిని అభినందించిన సీఐ

**కొత్తగూడెం, సెప్టెంబర్ 28 – ప్రభాతవార్త:**

ఎస్అండ్‌పీసీ కార్పోరేట్ ట్రైనింగ్ సెంటర్‌లో ఈ నెల 16వ తేదీన ప్రారంభమైన 75వ బ్యాచ్ సెక్యూరిటీ గార్డుల పున:శ్చరణ శిక్షనా తరగతులు ముగిశాయి. వన్‌టౌన్ సీఐ కరుణాకర్‌రావు పాల్గొని వారికి ఇండియన్ పీనల్ కోడ్, క్రైమ్స్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, పారిశ్రామిక ప్రాంత పరిధికి సంబంధించిన నేరాల గురించి సెక్యూరిటీ సిబ్బందికి అవసరమైన అవగాహనకోసం బోధనా తరగతులను నిర్వహించారు. శిక్షణలో పాల్గొన్న వారిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌వో జాకీర్‌హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ పోలీస్ దేశానికే ఆదర్శం

**-ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలకు మరింత చేరువ**

**కరకగూడెం,సెప్టెంబర్28,ప్రభాతవార్త.**

ఏడూళ్ళబయ్యారం సర్కిల్ పరిధిలోని కరకగూడెంలో 2కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను గురువారం ప్రభుత్వవిప్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు సందర్శించారు.ఈ సందర్భంగా మణుగూరు సబ్‌డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఎస్.వి రాఘువేంద్రరావు ఆధ్వర్యంలో ఏడూళ్ళబయ్యారం సీఐ శివప్రసాద్,కరకగూడెం ఎస్సై రాజారామ్ రేగాకు ఘనస్వాగతం పలికి పూలమొక్కలు అందజేశారు.ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలకు పోలీసులకు స్నేహపూరిత వాతావరణం నెలకొందని దేశంలో మరే రాష్ట్రంలో ఇలాంటి వ్యవస్థ లేదన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో,ప్రజాసమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా వున్నారన్నారు.రాష్ట్రం సుభిక్షంగా వుండేందుకు కేసీఆర్ పోలీస్‌శాఖలో ఎన్నో సంస్కరణలు తెచ్చారన్నారు.ఈ కార ్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి



**-ప్రతి రోజు ఉత్పత్తి అయ్యే బొగ్గును సకాలంలో సరఫరా చేయాలి**

**- మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్(పీపీ) జి. వెంకటేశ్వరరెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28**

భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్దిష్టమైన ప్రణాళికలు తయారు చేసుకుని సమిష్టి కృషితో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సింగరేణి డైరెక్టర్(పీపీ) జి. వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత కొండాపురం భూగర్భగనిని సందర్శించి కంటీన్యూయస్ మైనర్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రీయను పరిశీలించారు. అనంతరం పీకేఓసీ-2ను సందర్శించి వ్యూపాయింట్ ద్వారా క్వారీలో బొగ్గు ఉత్పత్తి, యంత్రాల పనితీరును పరిశీలించారు. మణుగూరు ఏరియాకు నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనకు మాన్‌పవర్, యాంత్రిక శక్తిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. ప్రతి రోజు ఉత్పత్తి అయ్యే బొగ్గును సకాలంలో సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఏరియా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, పీవోలు లక్ష్మీపతిగౌడ్, వీరభద్రరావు, ఆయా గనుల అధికారులు వీరభద్రుడు, బి. వెంకటేశ్వర్లు, మధుబాబు, శ్రీనివాస్, షబ్బీరుద్దీన్, సీవీ రెడ్డి పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలి

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28 ః**



పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అన్ని రకాల అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని, అందుకు అవసరమయ్యే అన్ని రకాల చర్యలు వెంటనే తీసుకోవాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐటీడీఏ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తొలుత నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిపనుల వివరాలు తెలుసుకుని పెండింగ్‌లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఐటీడీఏ ఈఈ తానాజీ, డీఈ రాములు, ఏఈ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపన

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం కార్పొరేషన్ 12వ డివిజన్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ.20లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలోని ప్రతి డివిజన్‌లో చిన్న చిన్న రోడ్లు సైతం వెతికి వెతికి సీసీ రోడ్లు వేశామని అన్నారు. నగర సమగ్రాభివృద్ధి కోసం ఇప్పటికే కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్లు, డ్రైన్లు వేశామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన రూ.50కోట్లతో ప్రత్యేకంగా పూర్తి స్థాయిలో సీసీ డ్రెయిన్‌లను నిర్మించేందుకు ఇప్పటికే శంకుస్థాపనలు చేశామని, పనులు కూడా కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, ఎమ్మెల్సీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్ చిరుమామిళ్ల లక్ష్మీ నాగేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, జిల్లా ఆర్టీఏ సభ్యులు వల్లభనేని రామారావు తదితరులు పాల్గొన్నారు.








## విమలమ్మ మృతి పట్ల మంత్రి పువ్వాడ సంతాపం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్నేహితుడు దండి ప్రేమ కుమార్ తల్లి దండి విమలమ్మ(78) మృతి పట్ల రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. గురువారం ఖమ్మం నగరం మామిళ్లగూడెంలోని వారి నివాసంకు వెళ్లి ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విమలమ్మ భర్త కోటయ్య, కుమారులు ప్రేమ్‌కుమార్, శ్యాం కుమార్, ఇతర కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

## ఎంఎస్ స్వామినాధన్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త, భారతదేశ హరిత విప్లవ పితామహుడు, ఎంఎస్ స్వామినాధన్ మరణం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆహార ధాన్యాల కొరతతో దిగుమతులపై ఆధారపడిన సందర్భంలో స్వామినాధన్ పరిశోధనలు, వారి కృషితో దేశీయంగా స్వయంసమృద్ధి సాధించామన్నారు. అధిక దిగుబడులు రాబట్టడం ద్వారా వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతాంగానికి ఆదాయం మెరుగు పడడంలో కూడా స్వామినాధన్ పరిశోధనలు తోడ్పడ్డాయన్నారు. అటువంటి మహనీయులు మనలను విడిచిపెట్టి పోవడం బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు.

## ఎన్నికల ప్రచార వాహన పూజా కార్యక్రమానికి హాజరుకండి

సారపాక ప్రభాతవార్త:




శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు రేగా కాంతా రావు ఆదేశాల మేరకు కరకగూడెం మండలం రాళ్లవాగు పెద్దముత్తల్లి గుడి ప్రాంగణంలో 10:30కు ఉదయం ఎన్నికల ప్రచార వాహన పూజ కార్యక్రమం, 11:30కు దుగినేపల్లి నుండి గ్రామంలో పర్యటన కలదని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘ నాయకులు, యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.




# జీవో నెంబర్ 3ను అమలు చేయాలంటూ ర్యాలీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఏజెన్సీలో ఉన్న జీవోనెంబర్ 3ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ సంఘ నాయకులు, కార్యకర్తలు గురువారం బైక్ ర్యాలీ నిర్వహించారు. దుమ్ముగూడెం, చర్ల భద్రాచలం మండలాలకు చెందిన కార్యకర్తలు చర్ల మండలం ఎదురుగుట్టల వద్ద ఆదివాసీల దైవాలైన సమ్మక్క సారలమ్మ గుడి వద్ద నుండి బైక్ ర్యాలీను ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీ చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూనెం శ్రీనివాస్, ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ .. ఏజెన్సీలోని జీవో నెంబర్ 3ను పటిష్టంగా అమలు చేయాలని, ఏజెన్సీ డీఎస్సీను ప్రకటించాలని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలంలో అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. బైక్ ర్యాలీ భద్రాచలంలో కొనసాగించిన అనంతరం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకుని ఎమ్మెల్యే కార్యాలయంలో సీసీకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు కొర్సా వెంకటేశ్వరరావు, ఏటీపీ రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి జయబాబు, సోయం కామరాజు, పాండ్ర హేమసుందర్, నాగేశ్వరరావు, నూపా సీతయ్య, సోందె మల్లుదొర, విజయరావు, పూనెం సురేష్, చింత ఉపేందర్, రేసు ఆదినారాయణమూర్తిపాల్గొన్నారు.




# యు-19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా నూతన టీం ఎంపిక



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

యు-19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపికలు గురువారం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించారు. ఈ ఎంపికలకు సుమారు 31 మంది విద్యార్థులు ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల నుండి పాల్గొన్నారు. వీరు ఈనెల 30 నుండి అక్టోబర్ 2 వరకు సంగారెడ్డిలో జరగబోయే యు-19 ఫుట్ బాల్ స్టేట్ లెవెల్ కాంపిటీషన్‌కి 18 మంది(వి.విజయబాబు, వై.విక్రమ్, కే.సాద్విక్, డి.నితిన్, బి.ఉదయ్‌కుమార్, బి.నగేష్, బి.విష్ణువర్ధన్, ఏ.సన్ను ఆదిత్య, ఐ.నవీన్, కె.లక్ష్మణ్, ఇ.వినయ్‌కుమార్, వి.చక్రి, ఎన్.నితిన్, జి.సనత్ చంద్ర, కె.వినిల్, జి.గుణశేఖర్, ఎస్.రవీందర్, జి.నివాస్) విద్యార్థులను ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎంపికలలో జి.వెంకటేశ్వర్లు సీనియర్ ఫిజికల్ డైరెక్టర్, ఉమ్మడి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ కే.ఆదర్శ్, ఉమ్మడి జిల్లా యు-19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ ఎండి.మూసాకలీం తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులపై పోలీసు నిర్బంధం ఆపాలి

**-తప్పుడు కేసులను ఎత్తివేయాలి**

**-సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద**




చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలం కేంద్రంలో గురువారం మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కమిటీ సభ్యుడు మాట్లాడుతూ .. ప్రతి రోజు ప్రజల సమస్యలపై మండల కేంద్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజలకు మేలు జరిగే దాని కోసం నిరంతరం పోరాటం చేసే ఉద్యమ నాయకుడు భద్రాచలం సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంద డివిజన్ కార్యదర్శి కొండా చరణ్‌ను కక్ష్యపూరితంగా చర్ల పోలీసులు అక్రమంగా ఉప నిర్బంధం చట్టం, ఇతర నిర్బంధ చట్టం, సెక్షన్లు మోపి జైలుకు పంపారని, ఇది దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈ నెల 25వ తేదీన భద్రాచలంలో డివిజన్ నాయకులు తలపెట్టిన కార్యక్రమంలో భాగంగా పోడు, పట్టాలు కావాలని, గుత్తి కోయలకు కూడా పట్టాలు, కులం, సర్టిఫికేట్లు, ఇవ్వాలని జరిగే కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు పంచుతుండగా చర్ల మండలంలోని బూరుగుపాడులో చరణ్‌ను ఆపి చర్ల ఎస్సై స్టేషన్‌కు రమ్మని అక్రమ కేసు బనాయించి ఖమ్మం జైలుకు పంపారని, ఇది అన్యాయమని, ప్రజల పట్ల పోరాడే నాయకులపై ఇలాంటికేసులు పెట్టడం దుర్మార్గమని, కాబట్టి ఈ కేసులను వెంటనే ఎత్తివేయాలని, చర్ల మండల నాయకత్వం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల దశలవారీ పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుజాత, లక్ష్మి, బాలు, తదితరులు పాల్గొన్నారు.




# మధ్యాహ్నం భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**- సీఐటీయూ మండల కన్వీనర్ నర్సింహారావు**




*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 28 :* మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ మణుగూరు మండల కన్వీనర్ ఉప్పుతల నర్సింహారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండల కేంద్రంలో మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. జీవో నంబర్ 8 ప్రకారం వేతనాలు, ఏరియర్స్ చెల్లించాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు అరుణ. శైలజ, రాణి, పద్మ, నాగమ్మ, మణెమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

**ఏఐటీయూసీ మద్దతు :** మణుగూరు మండల కేంద్రంలో మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల నిరవధిక సమ్మె శిబిరాన్ని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అక్కి నర్సింహారావు గురువారం సందర్శించి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. మధ్యాహ్నం భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్ల సమ్మెకు బీజేపీ సంఘీభావం

*అశ్వాపురం, సెప్టెంబర్28, ప్రభాతవార్త.*



తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం గత 17రోజులుగా చేస్తున్న సమ్మెకు గురువారం మండల బీజేపీ శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. సమ్మె శిబిరాన్ని సందర్శించిన బీజేపీ రాష్ట్రనాయకులు మహబూబాబాద్ పార్లమెంటరీ కన్వీనర్, అగ్రికల్చర్ రైస్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ కమిటి చైర్మన్ ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీలు తమ టీచర్ వృత్తినే కాకుండా బూత్ లెవల్ ఆఫీసర్లుగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ సమాజానికి అనేక విధాలుగా సేవ చేస్తున్నారని అన్నారు. వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పార్టీ మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య, జిల్లా కార్యవర్గసభ్యులు సురకంటి లింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కల్లూరి రామారావు, మండల ఉపాధ్యక్షులు బండ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వవిప్‌ను సన్మానించిన నెల్లిపాక రైతులు

*అశ్వాపురం, సెప్టెంబర్28, ప్రభాతవార్త.*



ప్రభుత్వవిప్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు నెల్లిపాకబంజర అభివృద్ధికి చేస్తున్న కృషికి హర్షం వ్యక్తంచేస్తూ గురువారం మణుగూరు క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జునరావు, నెల్లిపాకబంజర సర్పంచ్ గొర్రెముచ్చు వెంకటరమణ, రైతులు బెల్లం వెంకటేశ్వరరావు, మంద్రు వరప్రసాద్, సూర్యనారాయణ, చావా మహేశ్వరరావు, చిలకల రాములు, పోకల కృష్ణార్జునరావు పాల్గొన్నారు.

## వైభవంగా గణేశుడి శోభాయాత్ర

*అశ్వాపురం, సెప్టెంబర్28, ప్రభాతవార్త.*



మండ లంలో వాడవాడలా ప్రతిష్ఠించిన శ్రీ విఘ్నేశ్వరుడు నవ రాత్రులు ముగించు కొని గురు వారం నిమజ్జనానికి శోభాయమానంగా బయలు దేరాడు. గ్రామాల లోని యువకులు మహిళలు చిన్నారులు ఎంతో భక్తిశ్రద్ధలతో నృత్యాలతో వినాయకుడిని వాడవాడలా ఊరేగిస్తూ తీర్థప్రసాదాలను పంచిపెడుతూ శోభాయాత్ర నిర్వహించారు. లడ్డు వేలంపాటలో పోటీలు పడ్డారు. వినాయకుడి ప్రతిమలను గోదావరి మరియు తుమ్మలచెరువులో నిమజ్జనం చేశారు.

## పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుధ్య పనులు చేపట్టాలి

**-సిపిఐ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శికు వినతి**

*భద్రాచలం(క్రైం, ప్రభాతవార్త:*



భద్రాచలం పట్టణంలోని ప్రతి కాలనీలో వందల సంఖ్యలో ప్రజలు జ్వరాల బారిన పడి నానా ఇబ్బందులు పడుతున్నారని, పారిశుధ్య నిర్వహణపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పట్టణంలో మరింత ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టాలని, అదేవిధంగా ప్రతి కాలనీలో రోజు విడిచి రోజు బ్లీచింగ్ చల్లాలని, ప్రతి రోజు కాలనీలో ఫాగింగ్ చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో భద్రాచలం గ్రామపంచాయతీ కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లుకు సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మారెడ్డి శివాజీ, బత్తుల నరసింహులు, మీసాల భాస్కరరావు, ఎస్‌వీఎస్ నాయుడు, చాద శోభన్, యువజన నాయకులు కొలిపాక శివ, మారెడ్డి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలలో అన్నదానాలు

*బచ్చన్నపేట, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*

మండలకేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లోని వినాయక మండపాల వద్ద గురువారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలీంపూర్‌లోని కుమ్మరివాడలో, హనుమాన్ కాలనీలో రెండుచోట్ల అన్న దానాలు చేశారు. గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. శ్రీకాంత్, యాదిరెడ్డి, అంబదాను, శ్రీనివాస్‌రెడ్డి, రణదీర్, సత్తిరెడ్డి, చంద్రమౌళి, దాసా రం బాలనర్సయ్య, భాస్కర్, వెంకటేశ్, చంద్రమౌళి, శ్రీనివాస్, కనక య్య, శ్రీనివాస్, కర్ణాకర్, శ్రీనివాస్, అంజవ్వ, పాల్గొన్నారు.

## జక్కులుద్దీలో నేటి నుంచి స్పోర్ట్స్

*వరంగల్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*

వరంగల్ జిల్లాలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాలలో శుక్రవారం నుంచి రెండురోజులపాటు ఉమ్మడి జిల్లాస్థాయి అథ్లెటిక్స్ స్పోర్ట్స్ నిర్వహించబోతున్నట్లు హోస్ట్ ప్రిన్సిపాల్ జి.బిక్షపతి తెలిపారు. జక్కులుద్ది పాఠశాల/కళాశాలలో గురువారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 8బాలుర పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులకు అండర్ 14, 17లల ఖోఖో, వాలీబాల్, బాల్‌బ్యాడ్మింటన్, కబడీనడ, హ్యాండ్‌బాల్, టెలికాయిట్, చెస్ పోటీలతోపాటు అథ్లెటిక్స్ నిర్వహించబోతున్నామని తెలిపారు. పోటీలలో 750మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. క్రీడలను తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ సొసైటీ కార్యదర్శి బి.షఫీ ఉల్లా ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో ఉమ్మడి జిల్లా ఆర్ఎల్‌సీ-1 శ్రీపాల, ఆర్ఎల్‌సి-2 శ్రీనివాస్‌తోపాటు ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్, ఈవెంట్ ఇన్‌చార్జిలు, పీడీలు, పీఈటీలు, స్టాఫ్‌నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్‌పీఆర్‌డీ ఇండియా జనగామ జిల్లా అధ్యక్షులుగా అంతగల్ల మహేష్

*జనగామ టౌన్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*

వికలాంగుల హక్కుల జాతీయవేదిక ఎన్‌పీఆర్‌డీ ఇండియా జనగామ జిల్లా అధ్యక్షులుగా దశాబ్దకాలంగా వికలాంగుల హక్కులకోసం కృషిచేస్తున్న అంతగల్ల మహేష్‌ను రాష్ట్రనాయకులు ఎంపికచేశారు. ఈసందర్భంగా జనగామ పట్టణంలోని ఆర్ అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో గురువారం దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని సంఘం వ్యవస్థాపకుడు తుడుం రాజేందర్, రాష్ట్ర అధ్యక్షులు దైనంపల్లి మల్లికార్జున్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగరావు అంతగల్ల మహేష్‌కు అందచేశారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ వికలాంగుల ఆత్మగౌరవం, హక్కుల సాధన, వికలాంగుల సంక్షేమంకోసం నిరంతరం కృషిచేస్తున్న వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్‌పీఆర్‌డీ ఇండియాలో తనకు జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు వ్యవస్థాపకులు తుడుం రాజేందర్‌కు, రాష్ట్ర అధ్యక్షులు దైనంపల్లి మల్లికార్జున్‌కు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లసాని నర్సింగరావులకు కృతజ్ఞతలు తెలిపారు. క్షేత్రస్థాయిలో వికలాంగుల హక్కుల కోసం, వికలాంగుల ఐక్యతకోసం అన్నిసంఘాలను కలుపుకుని వికలాంగులకు మరింత కృషి చేస్తానని తెలియచేశారు.

## మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల దరఖాస్తుకు ఆహ్వానం

*జనగామ రూరల్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*

జిల్లాకేంద్రంలోని శామీరపేట మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పనిచేయడానికి మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.హరిప్రియ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాలలో బోటనీ, మైక్రోబయాలజీ, ఎకనామిక్స్, స్టాటిస్టిక్స్, ఫిజిక్స్ సబ్జెక్టులో ఒక్కోపోస్టు ఖాళీగా ఉందని, జనరల్ అభ్యర్థులకు సబ్జెక్టులలో 55శాతం, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు 50శాతం మార్కులు ఉండాలని పేర్కొన్నారు. పీహెచ్‌డీ, నెట్, సెట్, బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడునని, ఆసక్తిగల అభ్యర్థులు అక్టోబరు 3వ తేదీలోపు కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9949698695 / 8897538351 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## కాంగ్రెస్, బీజేపీ పాలితప్రాంతాల్లో పథకాలు అమలవుతున్నాయా..

*జఫర్‌గడ్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*

దేశంలో కాంగ్రెస్, బీజేపీ పాలించే రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయా అని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని కోణాచలం క్లస్టర్ గ్రామంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కడియం మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారంటీ కార్డులను హామీగా ఇచ్చి ప్రజలను మోసం చేయడానికి చూస్తున్నదన్నారు. ఆ గ్యారంటీ కార్డు సైతం తెలంగాణ పథకాలనుంచి పుట్టినవేనని, ముందుగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసి తరువాత తెలంగాణలో ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సొంటిరెడ్డి సంపత్‌రెడ్డి, ఎంపీటీసీ దేవేందర్, పాల్గొన్నారు.

## అసమానతలపై అక్షర యుద్ధం చేసిన జాషువా

*మరిపెడ,సెప్టెంబర్28, ప్రభాతవార్త*



అసమానతలపై అక్షరయుద్ధం చేసిన నవయుగ చక్రవర్తి వైతాళికుడు గుర్రం జాషువా అనికెవిపిఎస్ మడల అధ్యక్షుడు తప్పట్ల విజయ్ అన్నారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలోనిస్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఆయనకుఘనంగా నివాళులు అర్పించారు. విజయ్ మాట్లాడుతూ.. కవితనే ఆయుధంగాచేసుకొని వర్ణవ్యవస్థపై సంకుచిత భావాలతో అక్షరస్త్రాలను సంబోదించిన గొప్ప కవి,రచయితగుర్రం జాషువా అని అన్నారు. అనేక అవార్డులు, పుస్తకాలను రచించి సమాజాన్ని మేల్కొల్పినమహనియుడని కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పత్తిపాటి వినయ్, నందిపాటి నవీన్, మల్లెపాకవిజయ్, గోపి, రమేష్, మధుసూదన్, వడ్లకొండ నరేష్ పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి



*మహబూబాబాద్, సెప్టెంబర్28, ప్రభాతవార్త*

పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్నభోజన కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లాకార్యదర్శి కుంట ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె శిభిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జివో నెంబర్ 8ప్రకారం పెంచిన వేతనాలను ఏరియర్స్‌తో సహా వెంటనే చెల్లించాలన్నారు. 2022మార్చి 15న సిఎం కేసిఆర్ అసెంబ్లీ సాక్షిగా రూ.2వేల వేతనాన్ని పెంచుతున్నట్లు ప్రకటించి ఇంతవరకు అమలు చేయలేదని విమర్శించారు. పెండింగ్ వేతనాలనువెంటనే చెల్లించి కొత్తమెనూ ప్రకారం రేట్లు పెంచి బడ్జెట్ విడుదల చేయాలన్నారు. లేనియెడలసమ్మెను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, పొతుగంటి మల్లయ్య, యూనియన్‌జజిల్లా అధ్యక్షురాలు వేముల రుజన్య, రాధిక, యాకమ్మ, రాణి, సుగుణమ్మ, సుజాత, కవిత, మమత తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరు



*మహబూబాబాద్, సెప్టెంబర్28, ప్రభాతవార్త*

మహబూబాబాద్ మున్సిపాలిటి కేంద్రంలోని గిరిప్రసాద్‌నగర్ కాలనీవాసుల ప్రధాన సమస్య సిసి రోడ్డుఅని దానికి తన సిడిఎఫ్ నుండి నిధులు మంజూరి చేసినట్లు ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌తెలిపారు. గురువారం కాలనీలోని రోడ్డును పరిశీలించి కాలనీవాసులతో మాట్లాడారు. సిఎంకేసిఆర్ నాయకత్వంలో పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయన్నారు. రానున్నరోజుల్లో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. సిసిరోడ్డుకు నిధులు మంజూరి పట్లకాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో పర్యటించనున్న మంత్రి, ఎంపి,

*గార్ల, సెప్టెంబర్28 ప్రభాతవార్త:*

మండలంలో పలు అభివృద్ధి పనుల శంఖుస్థాపన కార్యక్రమాలకు శుక్రవారం గిరిజన శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, పార్లమెంట్ సభ్యురాలు మాళోత్ కవిత, రాజ్యసభ సభ్యులు వద్దిరాజ్ రవిచంద్ర, శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్‌లు రానున్నారని ఎంపిపి మూడ్ శివాజీచౌహన్ అన్నారు. గురువారం శీలంశెట్టి రమేష్ నివాసంలో ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతు రాంపురం వద్ద పాఖాలయేటి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంఖుస్థాపన చేయనున్నారని, మండలంలోని పలుగ్రామాలను కలుపుతు బిటిరోడ్లు, గ్రామాలలో అంతర్గత సిసిరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఈ శంఖుస్థాపనలకు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## చరణ్‌పై పెట్టిన ఉఫా చట్టాన్ని ఉపసంహరించాలి



*ఇల్లందు,అర్బన్,సెప్టెంబం28,ప్రభాతవార్త:*

సీపీఐఎంఎల్ ప్రజాపంథ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ పై పెట్టిన ఉఫా చట్టాన్ని తక్షణమే ఉపసంహరించాలని ఆపార్టీ అధ్వర్యంలోభగత్‌సింగ్ విగ్రహం వద్ద గురువారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగ అపార్డీ డివిజన్ కార్యాదర్శి నాయిని రాజు మాట్లాడుతూ,ప్రజాసమస్యలపైప్రశ్నించే గొంతును అణగతొక్కాలనే దుర్ధేశ్యంతో పోరాటం చేసే నాయకుల పై అక్రమ కేసులు పెట్టి బెదిరించాలని చూడటం దూర్మార్గమన్ననారు.ఉఫా చట్టంప్రయోగించేంత నేరం ఏంచారంటు ప్రశ్నించారు.ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలనను ఎండగట్టే వారందిపై తప్పుడు కేసులు పెట్టి లొంగతీసుకోవాలను కోవటంవారి అధికార దుర్వినియోగానికి నిదర్శనమన్నారు.తక్షణమే చరన్‌పై పెట్టిన కేసును ఉపసంహరించుకోని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ప్రత్యేక్ష ఆందోళనలు చేస్తామన్నారు.ఈ కార్యాక్రమంలో బుర్ర వెంకన్న,రేసు బోసు శ్రీరామ్ కోటయ్య, ఫృధ్వీ,వెంకటేశ్వర్లు,శేషయ్య,వెంకన్న,మల్లేష్ పాల్గొన్నారు.

## గణనాధులకు ఘనంగా వీడ్కోలు...



*ఇల్లందు,అర్బన్,సెప్టెంబం28,ప్రభాతవార్త:*

తొమ్మిది రోజుల పాటు భక్తుల చేత విషేశపూజలందుకున్న విగ్నేశ్వర్లును గంగమ్మ ఒడికి చేరేందుకు తరలిపోతున్న సందర్భంగ మున్సిపల్ పాలకవర్గం,మున్సిపల్‌శాఖల సంయుక్త



అధ్వర్యంలో,మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటీ వెంకటేశ్వరరావు నేతృత్వతంలో నిర్వహించిన స్వాగత వీడ్కోలు కార్యక్రమం గురువారం అట్టహసంగ సాగింది.ఈ కార్యాక్రమానికి ముఖ్యఅతిథిగా హజరైన ఎమ్మెల్యే హరిప్రియ స్వాగత ప్రాంగణం వద్దకు వస్తున్న గణేష్ విగ్రహాలకుపూల వర్షం కురిపిస్తు ఘనస్వాగతం పలికారు.వచ్చే ఏడాది ఇంతకు మించిన రెట్టిపు ఉత్సహం,భక్తి శ్రద్దలతో గణప్త్ర నవరాత్రులు నిర్వహించుకునేందుకు ఇల్లందు ప్రజలను,తమను ఆశీర్వదించాలని ఆ గణనాధుడిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది,ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ జయంతి

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్28, ప్రభాతవార్త*

భగత్‌సింగ్ ఆలోచన విధానం నేటికి అనుస రణీయం అని భగత్‌సింగ్ స్టడిసర్కిల్ అధ్యక్షుడు కళ్లెం వీరారెడ్డి అన్నారు. గురు వారం భగత్‌సింగ్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు తన 23ఏళ్లజీవితంలో ఏడు సంవత్సరాలు ప్రపంచ దేశాల విప్లవాలను అధ్యయనం చేసి కారల్‌మార్క్స్, స్టాలిన్ రచనలను అవగతంచేసుకొని విప్లవమార్గంలో బ్రిటిష్ వారికి ఎదురొడ్డి పోరాడాడని అన్నారు. భగత్‌సింగ్ వారసులుగా నేటి యువత ఆయన ఆశయాలను కొనసాగించేందుకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు బ్రేడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఉప్పలయ్య, సోమ గోవర్ధన్, తండసదానందం, సోమ సైదులు, సత్యం, శ్రీధర్‌రెడ్డి, కె.శ్రీనివాస్, మల్లారెడ్డి, హన్మంతు, వీరన్న, వీరునాయక్, హరీష్, నాగముని, సాయిలు,బావ్‌సింగ్, గోపి, వైద్యులు వెంకట్రాములు, రవీందర్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఓసీ ప్రభావిత జాబితాలో మా ప్రాంతాలను చేర్చండి



*ఇల్లందు,అర్బన్ సెప్టెంబర్28,ప్రభాతవార్త:*

జేకే5 ఓసీ విస్తరణకు సంబందించి నూతనంగ ఏర్పాటు చేస్తున్న పూలపల్లి ఓసికి సంబంధించి తిలక్‌నగర్ పంచాయతీని సైతం ఓసీ ప్రభావితనిర్వాసిత ప్రాంతంగ గుర్తించేలా చూడాలని స్థానిక ప్రజలు గురువారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే హరిప్రియను కలిసి వినతి ప్రతాన్ని అందజేశారుఈ సందర్భంగ వారుమాట్లాడుతూ,ఓసీ ఏర్పాటు విషయంలో సింగరేణి అధికారులు పొంతనలేని సమాధనం చెబుతు ప్రజలను మోసం చేస్తున్నట్లు ఆరోపించారు.ముందుగా తిలక్‌నగర్ పంచాయతీ పరిధిలోకి ఓసి ప్రభావం ఉండదని తెలిపిన అదికారులు నేడు మాకు ఏలాంటి సమాచారం ఇవ్వకుండా పర్వేనిర్వహిస్తు రెడ్ మార్క్ చేస్తున్నట్లు తెలిపారు.దీంతో తాము తీవ్ర భయందోళనకు గురైతున్నట్లు తెలిపారు. మా ప్రాంతాన్ని సైతం నిర్వాసిత ప్రాంతగ గుర్తించి తమను సురక్షిత ప్రాంతానికి తరలించి అన్ని సదుపాయలు కలిపించాలన్నారుమాకు తగు నాయ్యం చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు.ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే సమస్యపై చర్చించి తగు నాయ్యం చేసేందుకు కృషి చేస్తామని హమి ఇచ్చారు.వినతి పత్రం అందజేసిన వారిలో నిర్వాసితులు పాల్గొన్నారు.

## రోగులకు పాలు,పండ్లు పంపిణి



*ఇల్లందు,అర్బన్,సెప్టెంబం28, ప్రభాతవార్త:*

యాదవ సంఘం రాష్ట్రనాయకుడు,ఖమ్మం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడిగా పనిచేసిన పగడాల నాగరాజు జయంతి వేడుకలను ఇల్లందులో గురువారంఘనంగ నిర్వహించారు.ఈ సందర్భంగ ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు,పండ్లు పంపిణి చేశారు.ఈ సందర్భగ యాదవ సంఘం నాయకుడుఉపేందర్ మాట్లాడుతూ,నాగరాజు తాను బ్రతి ఉన్న రోజుల్లో పేద విద్యార్థులకు విద్య కోసం ఆర్థిక చేయూతను అందించారన్నారు.నిరుపేద కుటుంబాలకుఆర్థిక సహకారం అందించారన్నారు.ఇలాంటి సామాజీక సేవా దృక్పదం కలిగి ఉన్న వ్యక్తి నేడు మన మధ్య లేకపోవటం విచారకరమన్నారు.ఈ కార్యక్రమంలోషేక్ సర్వన్,ఉపేందర్,తదితరులుప పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శిగా సురేష్

*మహబూబాబాద్ (నెహ్రూసెంటర్) సెప్టెంబరు 28 ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రదాన కార్యదర్శిగా జిల్లా కేంద్రానికి చెందిన నీరుటి సురేష్ ను జిల్లా పార్టీ అద్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి నియమించాడు .అమేరకు గురువారం నియామక ఉత్తర్వులు అంజేశాడు.తనకు ఈ పదవి రావడానికి సహకరించిన కాంగ్రెస్‌పార్టీ నాయకులకు కార్యకర్తలు ప్రదానంగా జిల్లాఅద్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు .తాను ఈఎన్నికల్లో పార్టీ అభ్యర్ది గెలుపుకోసం కృషి చేస్తానని అన్నాడు.

## పేదలకు ఇండ్ల స్థలాలు దక్కేవరకు పోరాటం ఆగదు

కురవి, ప్రభాతవార్త



ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్న ప్రతి పేదవానికి ఇండ్ల స్థలాలు దక్కేవరకు సిపిఐ పోరాటం కొనసాగిస్తుందని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వర్‌రావు అన్నారు. గురువారంకురవి శివారులో పేదలు వేసుకున్న గుడిసెలను సందర్శించారు. గత తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లస్థలాలు పంపకపోవడం, పక్కా గృహాలు నిర్మించకపోవడంవల్ల పేదలు ఎర్రజెండా ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములను ఆక్రమించి గుడిసెలు వేసుకుంటున్నారని దీనికిప్రభుత్వమే బాధ్యత వహించి అర్హులైన ప్రతి పేదవాడికి ఇంటిస్థలంతో పాటు గృహలక్ష్మి పథకం కింద ఇళ్లమంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలకు నిజమైన అర్హులను మరిచి గులాబీపార్టీకి చెందిన వారికే ఎంపిక చేయడం అన్యాయం అన్నారు. ఒక్క దళితబంధు పథకం ఐదుగురికి పంచడం ఇదేఎక్కడి జీవోనో అర్థం కావడంలేదని, ఓట్లను కొల్లగొట్టడం కోసం ఈ విధమైన చౌకబారు విధానాలు అవలంభించడం తగదన్నారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, కరణం రాజన్న, పోగుల శ్రీనివాస్‌గౌడ్,కన్నె వెంకన్న, దూదికట్ల సారయ్య, బుర్రుల కృష్ణ, బొల్లం ఉప్పలయ్య, నాగరాజు, నితిన్, ఏసుమనితదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడిలోకి గణపయ్య



గార్ల, సెప్టెంబర్28 ప్రభాతవార్త:
మండలంలోని పలు గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని ఉత్సవ కమిటీలు ఆధ్వర్యంలో గురువారం గణపతి బొప్పామోరియా, బోలోగణేష్ మహరాజ్‌కే జై అంటు నామా స్మరణలతో గంగమ్మ ఒడిలోకి సాగనంపి పోయి రావయ్య గణపయ్య అంటు ఘనంగా నిమజ్జనం నిర్వహించారు. వైభవంగా ఊరేగింపు నిర్వహించగా ఇంటింటా హారతులు అందించారు. పాఖాల ఏటి చెక్‌డ్యాం వద్ద నిమజ్జన కార్యక్రమానికి ఏర్పాట్లు చేసి సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎస్సై బాణోత్‌వెంకన్నతో కలిసి పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామపంచాయితీ సిబ్బంది, పోలీస్‌సిబ్బంది, వివిధ రాజకీయనాయకులు, ప్రముఖులు, యువత, ఉత్సవ కమిటీలు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి లడ్డుప్రసాదం పాట రూ.1,45,116



గార్ల, సెప్టెంబర్28 ప్రభాతవార్త:
వర్తక సంఘభవన్‌లో గణేష్ యుసేనా ఆధ్వర్యంలో విఘ్నేశురుడు మండపం గురువారం నిర్వహించిన లడ్డుప్రసాదం పాటను గణేష్ యువసేనా జూనియర్ టీం తాళ్ళపల్లి రాహుల్, రోహిజత్, స్రవంత్, నల్లమాససాయి, హరీష్, వంశీ, కత్తినాగరాజు, అజయ్, శ్రీకాంత్, నవదీప్, పవన్,లు 1లక్ష45వేల 116రూపాయలకు దక్కించుకున్నారని గణేష్‌యువ సేనా కమిటి సభ్యులు తెలిపారు.

## విఘ్నేశ్వరుడి శోభయాత్రలో భక్తులకు మజ్జిగ పంపిణి

గార్ల, సెప్టెంబర్28 ప్రభాతవార్త:



గణనాధుడి నిమజ్జన కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలో గణేష్‌కమిటి ఆధ్వర్యంలో నవరాత్రులు పూజలు అందుకున్న గణపయ్యలను వివిధ గ్రామాలు, మండల కేంద్రంలోని మండపాల వద్ద వినాయక విగ్రహాలను శోభయాత్ర నిర్వహించారు. మండల కేంద్రంలోని సురేఖ మెడికల్ యజమానులు కమల్‌కుమార్ అగ్రవాల్, మనోజ్‌కుమార్ అగ్రవాల్ ఆధ్వర్యంలో శోభయాత్రలో పాల్గొన్న గణేష్ కమిటి సభ్యులు, భక్తులకు ఉచితంగా చల్లని మజ్జిగ, తాగునీటిని సరఫరా చేసి భక్తుల దాహాన్ని తీర్చారు. విఘ్నేశ్వరుడి నిమజ్జన శోభయాత్రలో పాల్గొన్న మండల పరిధిలోని భక్తులందరికి ఉచితంగా మజ్జిగ, తాగునీరు సరఫరా చేసినందుకు ప్రముఖులు, భక్తులు అభినందనలు తెలిపారు.

## చంద్రబాబు అరెస్టు విషయంలో కెటిఆర్ వైఖరి బాధాకరం



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:
మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అరెస్టు కాగా కెటిఆర్ చేసిన వాఖ్యలు బాధాకరమని టిడిపి నియోజకవర్గ నాయకులు కాట్రం స్వామిదొర పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ కక్ష అరెస్టుపై సంఘీభావం తెలపడంపై ఆంక్షలు విధించేలా ఐటి మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలు ప్రజాస్వామ్యాన్ని కూని చేసేలా ఉన్నాయన్నారు. కెసిఆర్ కుటుంబం ఢిల్లీ వెళ్లి నిరసనలు చేసిన విషయాన్ని కెటిఆర్ మర్చిపోవడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నార్లపాటి శ్రీనివాస్, అంకోలు వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## కొండా చరణ్‌ను వెంటనే విడుదల చేయాలి



అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:
కామ్రేడ్ కొండా చరణ్‌ను వెంటనే విడుదల చేయాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రజాపంథా కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాయకులు గోకినేపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్‌ను చర్ల పోలీస్‌లు ఉప, రాజద్రోహ చట్టాలను మోపి అక్రమంగా అరెస్టు చేయడాన్ని తాము ఖండిస్తున్నట్లు తెలిపారు. పోలీస్‌లు కుట్ర పన్ని తప్పుడు కేసులు పెట్టడాన్ని ప్రజాస్వామిక వాదులు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కంగాల కల్లయ్య, వాసం బుచ్చిరాజు, బాడిస లక్ష్మణరావు, కంగాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## "కుక్కకాటు" పై అవగాహన



అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త
మండల పరిధిలోని యర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం "వరల్డ్ రేబిస్ డే" సందర్భంగా కుక్కకాటుపై వైద్యాధికారి తన్మయి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధిగా పెంపుడు జంతువులకు టీకాలు వేయించాలని, కుక్కకాటు వేసిన వెంటనేగాయాన్ని సబ్బుతో కడిగి నీటితో శుభ్రపరచాలని, వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో యాంటీరేబిస్ టీకాలు వేయించుకోవాలన్నారు. ప్రథమ చికిత్సతోనే ఎక్కువగా రేబిస్ వ్యాధిని అరికట్టవచ్చుని,నాటు వైద్యాలను నమ్మవద్దన్నారు. రేబిస్ వ్యాధి సోకిన వారు హైడ్రోఫోబియా (జలభయం) బాధపడుతారన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది పూలమ్మ, ఇస్తేర్‌రాణి, కృష్ణయ్య, నాగేశ్వరరావు, శారారాణి తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త

## ప్రజాపంథా నిరసన ప్రదర్శన



దమ్మపేట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:
మండల కేంద్రం దమ్మపేటలో గురువారం సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. సిపిఐఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కొండా చరణ్‌పై ఉప, రాజ ద్రోహం చట్టం క్రింద చర్ల పోలీస్‌లు అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపడాన్ని ఖండిస్తూ నిర్వహించిన ఈ ర్యాలీలో రాష్ట్ర నాయకులు గుమ్మడి నర్సయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరణ్‌పై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలని, ఆయనను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పోలీస్‌లు, కెసిఆర్ ప్రభుత్వం అక్రమంగా నల్ల చట్టాలను ప్రయోగించడం ఇటీవల ఒక ఆనవాయితీగా మారిందని అన్నారు. ప్రజా ఉద్యమాల్లో మురుగ్గా ఉన్నారనే దురుద్దేశ పూరితంగా ఈ రాజ ద్రోహం కేసు ఉప చట్టం బనాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి అమర్లపూడి రాము, ఊకే అప్పారావు, ముత్యాలరావు, ఆదినారాయణ, కాంతారావు, రాముడు, నాగేష్, కృష్ణారావు, లక్ష్మి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాగొడ్డుగూడెంలో బోరు పనులకు భూమిపూజ



అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:
మండల పరిధిలోని ఊట్లపల్లి పంచాయతీ పరిధిలోని వాగొడ్డుగూడెం గ్రామంలో గురువారం నూతన బోరు పనులకు భూమిపూజ చేశారు. వాగొడ్డుగూడెం గ్రామంలో గత కొన్ని నెలలుగా బోర్ సరిగా పనిచేయడం లేదు అంతే కాకుండా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో గ్రామస్థులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలో గ్రామస్థుల సమస్యలపై సర్పంచ్ సోధు జ్యోత్స్నబాయి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు వివరించారు. వెంటనే స్పందించిన ఆయన బోరు మంజూరి చేయించగా పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎమ్మెల్యేకు గ్రామస్థుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆవులకు, గేదెలకు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:
మండల కేంద్రం అశ్వారావుపేటలో గల పశువైద్యశాలలో గురువారం ఆవులు, గేదెలకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు చేశారు. పలు జీవాలకు నట్టల నివారణ మందులు వేశారు. అనంతరం మందులు అందజేశారు. అదే విధంగా రాబీస్ డే పురస్కరించుకొని పెంపుడు కుక్కలకు రాబీస్ వ్యాధి నిరోధక టీకాలను వేశారు. పెంపుడు కుక్కల పెంపకం దారులకు ప్రతీ గురువారం యాంటీ రాబీస్ వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వెంకటేశ్వర్లు, అశోక్, భవాని, గోపాలమ్మితనాగేంద్ర పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు వంద రోజుల్లో అమలు

## కాంగ్రెస్ పార్టీతోనే బంగారు తెలంగాణ సాధ్యం

*కారేపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :* తెలంగాణ రాష్ట్రంలో 9సంవత్సరాల టీఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి రాగానే కాంగ్రెస్ 100రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని వైరా నియోజకవర్గ నాయకులు టీపీసీసీ స/భ్యులు ధారావత్ రామ్మూర్తి నాయక్, మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల గురువారం పేర్కొన్నారు. సింగరేణి మండలం భాగ్యనగర్ తండా అహల్యతండా, పోలంపల్లి గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6గ్యారెంటీ పథకాల అమలుపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. భాగ్యనగర్ తండా గ్రామంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత టీఆర్ఎస్కె దక్కుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి వారి స్వప్రయోజనాలకే పథకాలను ప్రవేశపెట్టి ఆ కుటుంబం టీఆర్ఎస్ నేతలు ధనికులయ్యారని ఆరోపించారు. కాంగ్రెష్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పనిసరిగా అమలు చేస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రజలకు



సోనియమ్మ అభయ హస్తం మహిళలకు ప్రతీ నెల రూ. 2,500లు, కేవలం రూ. 500లకే వంట గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచిత ప్రయాణం కల్పిస్తుందన్నారు. రైతు భరోసా భాగంగా ప్రతీ ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ. 15వేలు , రూ. 12వేలు వ్యవసాయ కూలీలకు, వరి పంటకు రూ. 500లు బోనస్ అందజేస్తుందన్నారు. గృహ జ్యోతి కార్యక్రమంలో భాగంగా ప్రతి కుటుంబానికి ప్రతీ నెల 200ల యూనిట్ల ఉచిత విద్యుత్ సమకూరుస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు కార్యక్రమంలో ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం రూ. 5లక్షలు ఉద్యమకారులకు 250చ.గ ఇంటి స్థలం పంపిణీ చేస్తుందన్నారు. యువ వికాసం విద్యార్థులకు రూ. 5లక్షలు విద్యా భరోసా కార్డు ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తుందన్నారు. చేయూత పథకం ద్వారా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు కల్లుగీత కార్మికులు, నేత కార్మికులు, ఎయిడ్స్, ఫైలేరియా బాధితులకు నెలకు రూ. 4వేలు ఫించన్ ఇస్తుందన్నారు. పేదలకు రూ. 10లోల రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ బద్రునాయక్, వీరన్న, లత, హనుమ, భూక్యా తారాచంద్, కుమార్, వీరన్న, బిచ్చ, లలిత, చందా తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మయ్యకు మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత



*వైరా, సెప్టెంబర్28, ప్రబాతవార్త:* వైరా మున్సిపాలిటీ 14వ వార్డు ఇందిరానగర్ కాలనీ నివాసి మోదుగు లక్ష్మయ్యకు మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ప్లాస్టిక్ సామానులు అమ్ముకొని జీవనం సాగిస్తున్న మోదుగు లక్ష్మయ్యకు రోడ్డు ప్రమాదం జరగడం, కిడ్నీ సమస్య వలన బాడీ మొత్తం వాపు వచ్చింది. భార్యకు కూడా ఆరోగ్యం బాగా లేకపోవడం వలన వైద్య ఖర్చులను కుటుంబ పోషణకు ఆర్థికంగా ఇబ్బందిపడుతూ ధాతల సహాయం కోసం ఎదురుచూస్తున్న విషయం తెలుసుకున్న మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత గురువారం మోదుగు లక్ష్మయ్య ఇంటికెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ చిన్న సహాయం కూడా ఆపదలో ఉన్నవారికి చాలా ఉపయోగపడుతుందని, మానవత్వంతో ధాతలు ముందుకు వచ్చి మోదుగు లక్ష్మయ్యకు సహాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహన్‌రావు, ఆదూరి ప్రేమ్‌కుమార్, మాదినేని నాగరాణి, పిసరు ప్రశాంత్, గరిడేపల్లి సాయి, కంభంపాటి సత్యనారాయణ, చట్ల దానియేలు, మోదుగు చిన్న నాగరాజు, కర్లకంటి వెంకటేశ్వర్లు, శ్రీను, పిడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాములునాయక్‌కు వినతి

*వైరా, సెప్టెంబర్28, ప్రబాతవార్త:* వైరా నియోజకవర్గ ఆరోగ్య సిబ్బంది జాయింట్ యాక్షన్ కమిటీగా గురువారం ఎమ్మెల్యే రాములునాయక్‌ను కలిసి ఇటీవల ఆరోగ్య శాఖలో వెలువడిన జీవో నెంబర్ 142 రద్దు చేయాలని విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ జీవో వలన ఆరోగ్యశాఖలోని వివిధ క్యాడర్ల సిబ్బంది పోస్టులను తగ్గించడం రద్దు చేయడం జరుగుతుందని, దీనివలన ప్రజలకు ఆరోగ్య సేవలు సక్రమంగా అందకపోవచ్చు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులు, ముగ్గురు స్టాఫ్‌నర్స్, ఐదుగురు సూపర్‌వైజర్లు ప్రస్తుతం ఉండి ప్రజలకు 24 గంటల వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ జీవో నెంబర్ 142 అమలైతే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేవలం ఒక వైద్యుడు ఒక స్టాఫ్‌నర్స్, ముగ్గురు సూపర్‌వైజర్లు మాత్రమే ఉండి వైద్యసేవలు అందించాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్‌లోని ఆరోగ్యశాఖ సిబ్బంది ధనలక్ష్మి, భాస్కర్, శివరాజ్,అనంతరాములు, పెద్దపుల్లయ్య, రాజా కొమరమ్మ, జ్యోతిరత్నం, ఏఎన్ఎంలు కృష్ణకుమారి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కలిసిన సంతగుడి చైర్మన్



*కారేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :* మండల కేంద్రమైన కారేపల్లిలో గల శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం (సంతగుడి)లో ధ్వజస్తంభ ఏర్పాటుకు రూ. 2లక్షలు నిధులు కేటాయిస్తే చర్యలు తీసుకుంటామని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర హామీ ఇచ్చినట్లు కారేపల్లి సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య అన్నారు. పురాతన ధ్వస స్తంభం శిథిలావస్థకు చేరుకోవటంతో సంతగుడి చైర్మన్ అడ్డగోడ ఐలయ్య గురువారం ఖమ్మంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలుసుకొని విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ధ్వజ స్థంభం నూతనంగా ఏర్పాటు చేయడానికి రూ. 2లక్షలు నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చినట్లు ఐలయ్య పేర్కొన్నారు. దేవాదాయ ధర్మాదాయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం , వారాంతపు సంత అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఐలయ్య తెలిపారు. ఈయన వెంట ఎండోమెంట్ సిబ్బంది గణితి నారాయణ ఉన్నారు.

## బిటెక్ విద్యార్థికి రూ.20వేలు ఆర్థిక సహాయం




*వైరా, సెప్టెంబర్28, ప్రబాతవార్త:* గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో బిటెక్ చదువుతున్న వైరా మండల అష్ణగుర్తికి చెందిన యాదాల రాణికి రూ.20వేలు లయన్స్ విద్యాట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులకు లయన్స్ విద్యాట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం వలన వారు చదువుకొని మంచి ఉద్యోగాలను పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, ఎల్‌సిఐఎఫ్ కోడె సతీష్, ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, హంగర్ రిలీఫ్ చైర్మన్ కెవి.ప్రసాద్, వుయ్యూరు రామకృష్ణ, జాల మహాలక్ష్మి, కె.గోపి పాల్గొన్నారు.




## దశదినకర్మకు హాజరైన బీఆర్ఎస్ నాయకులు



*కారేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :* సింగరేణి మండలం వెంకట్యాతండా బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ భర్త గుగులోత్ కరణ్‌సింగ్ ఇటీవల మృతి చెందడంతో గురువారం బీఆర్ఎస్ నేతలు దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, ఉన్నం వీరేందర్, అడపా పుల్లారావు, బత్తుల శ్రీనివాస్, కో ఆప్షన్ ఎండి హనీఫ్, సొసైటీ డైరెక్టర్ డేగల ఉపేందర్, మర్సకట్ల రోశయ్య, మండల సోషల్ మీడియా కన్వీనర్ భూక్యా రాంకిషోర్ నాయక్, యూత్ నాయకులు బానోత్ కోటి, గుగులోత్ హారు, కల్తీ అరుణ్‌కుమార్, బీఆర్ఎస్ కార్యాలయం ఇన్‌చార్జి తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం కార్మికుల సమ్మె ప్రారంభం



*కారేపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :* మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేసే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నరవధిక సమ్మె ఆరభమైందని సీఐటీయు సింగరేణి మండల కన్వీనర్ కె నరేంద్ర పేర్కొన్నారు. కారేపల్లిలో గల ఎంఈవో కార్యాలయం వద్ద గురువారం మధ్యాహ్నం భోజనం కార్మికుల సమ్మెను ప్రారంభించారు. మధ్యాహ్న భోజనం కార్మికులకు ప్రభుత్వం ఇస్తానన్న వేతనం రూ. 3వేలు ఇంత వరకు చెల్లించలేదని తెలిపారు. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, కోడిగుడ్డుకు అదనపు బడ్జెట్ చెల్లించాలని, ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. జీవో నెంబర్ 8ప్రకారం వేతనాలు ఏరియర్స్ చెల్లించాలని, మధ్యాహ్న భోజనాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పరాదని, గ్యాస్ సబ్సిడీపై ఇవ్వాలని, పనిచేసే కార్మికులు అక్రమ తొలగింపులు చేయకూడదన్నారు. రాజకీయ, అధికారుల వేధింపులు అరికట్టాలని, వంట షెడ్లు, పాత్రలు వంటి మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్రమాద భీమా, పీఎఫ్ ఈఎస్ఐ గ్రాట్యూటీ సౌకర్యాలు ఇవ్వాలన్నారు. దీనికి సమాన వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ నిర్ణయించాలని, ఏలాంటి షరతులు లేకుండా బ్యాంకు రుణాలు ఇవ్వాలని కోరుతూ సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల కార్యదర్శి మేదరి మంగతాయి, అధ్యక్షులు నర్సమ్మ, ఉపాధ్యక్షురాలు విక్టోరియా స్వరూప, మంగా లక్ష్మీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సహాయం చేయడంలో సన్‌రైజ్ సంస్థ ముందుంటుంది

*వైరా, సెప్టెబర్28, ప్రబాతవార్త:* వైరా మండలం గండగలపాడు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు కుర్చీలు, వాటర్ క్యాన్‌లు, టేబుల్, పుస్తకాలు వస్తువులను భద్రపరచడానికి ర్యాక్‌ను సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి సంస్థ ఉపాధ్యక్షులు ఏనుగు శివరాఘవ తండ్రి జన్మదిన సందర్భంగా అందజేశారు. వృద్ధ దంపతులకు నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు మాలతిదాస్ మాట్లాడుతూ సహాయ కార్యక్రమాల్లో ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్‌బాబు, సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎండమావుల్లాంటి కాంగ్రెస్ వాగ్దానాలను నమ్మి మోసపోవద్దు

- స్థానిక నాయకులను కాదు... సీఎంను, తనను చూసి ఓట్లేయండి- ఎమ్మెల్యే సండ్ర విజ్ఞప్తి





*తల్లాడ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*

ఎండమావుల్లాంటి కాంగ్రెస్ వాగ్దానాలను నమ్మి మోసపోవద్దని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం తల్లాడ మండలంలో రూ. 36 కోట్ల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలోలేని సంక్షేమ పథకాలను కేసీఆర్ తెలంగాణలో అమలుచేస్తున్నారని, ఇటీవల కాంగ్రెస్ నాయకులు ఎండమావుల్లాగా హామీలిచ్చి ప్రజలను మోసం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని, అలాంటి పార్టీకి ఓట్లు వేసి కేసీఆర్ ప్రభుత్వానికి మోసం చేయవద్దని కోరారు. త్వరలో జరిగే ఎన్నికలు గ్రామ స్థాయి ఎన్నికలు కాదని, రాష్ట్ర ప్రగతిని నిర్ధారించే ఎన్నికలని, రాష్ట్ర స్థాయిలో సీఎం కేసీఆర్‌ను, నియోజకవర్గ స్థాయిలో మీ కోసం పాటుపడుతున్న తనను, నాలుగోసారి గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, డిసిసిబి సీఈఓ అట్లూరి వీరబాబు, డిసిఓ కృష్ణకుమారి, ఈఈ హేమలత, పీఆర్ ఎఈ అశోక్, సర్పంచ్‌లు తూము శ్రీనివాసరావు, తూము వీరభద్రరావు, కొమ్మినేని ప్రభాకరరావు, వరపర్ల ఉమా ఉదయ్, శీలం కోటారెడ్డి, కేతినేని చలపతిరావు, బద్దం కోటిరెడ్డి, అంబేద్కర్ నగర్ సర్పంచ్ ఆర్యా తదితరులు పాల్గొన్నారు.




## పేద ఎంబిబిఎస్ విద్యార్థినికి ఆర్థిక చేయూత



*కల్లూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*

కల్లూరు శాంతినగర్‌కు చెందిన ఖమ్మంపాటి అమూల్య ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షల్లో 420 మార్కులతో ఎంబిబిఎస్‌లో సిరిసిల్ల ప్రభుత్వ కళాశాలలో సీట్ సాధించింది. ఆర్థికంగా పేద విద్యార్థిని కావడంతో మాస్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు మధు గురువారం రూ. 15 వేలు ఆర్థిక సహాయాన్ని ఆర్డిఓ అశోక్ చక్రవర్తి చేతుల మీదుగా అమూల్యకు అందజసి, నీట్‌లో ప్రతిభ కనబరడచటం పట్ల విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కొండూరు కిరణ్, గుర్రాల సుధీర్‌కుమార్, నల్లగట్ల మధు, వందనం అప్పారావు, మల్లేశ్వరరావు, రాజా, సాల్మన్‌రాజు, ప్రకాష్, రోజ్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్



*తల్లాడ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కలకొడిమ గ్రామానికి చెందిన మెంతుల వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గురువారం నిర్వహించిన ఆయన దశదిన కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్‌లు పాల్గొని వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ యాదవ సంఘం అధ్యక్షులు దేగల సురేష్ యాదవ్, మండల కార్యదర్శి మద్దెబోయిన పంపాద్రి, చిర్రా లింగయ్య, సైదులు, వీరయ్య, నరసింహారావు, గోళ్ళ శ్రీను, ఏనుముల రాము, వెంకటేశ్వర్లు యాదవ్, చల్లా కృష్ణ, కొండయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే 142 జీవోను రద్దు చేయండి



*తల్లాడ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*

రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖలో మానవ వనరుల హేతుబద్ధీకరణ కోసం ఉన్న జీవో నెం. 142ను తక్షణమే రద్దు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ జేఏసి నేతలు డాక్టర్ సీతారాములు, జి. భాస్కర్‌లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను కలిసి వినతిపత్రం సమర్పించారు. గురువారం నియోజకవర్గ స్థాయిలోని డాక్టర్లు, సిహెచ్‌ఓలు ఎమ్మెల్యేను కలిసి జనాభా ప్రాతిపదికన కాకుండా ఇష్టానుసారంగా విడుదల చేసిన జీఓ 142 వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు గుదిబండగా మారిందని, గతంలో ఎప్పట్నుండో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉండే పోస్టులను తొలగించటం కోసం 142 జీవో ద్వారా పోస్టులకు మంగళం పాడేందుకు తీసుకొచ్చారని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ జీఓ వలన 123 ఇనిస్టిట్యూషన్‌లను రద్దు చేయటంతో పాటు 1207 పోస్టులను సూపర్ న్యూమరీ పేరుతో బ్రేకప్ చేస్తూ 2606 పోస్టులను సర్ఫెస్ చేస్తున్నారని ఎమ్మెల్యేకు వివరించారు.

## ఎమ్మెల్సీ కవితపై భాజాపా రాజకీయ కక్ష

**- అక్రమ కేసులుపెడితే ఖబడ్దార్ -జాగృతి సంస్థ బాధ్యుడు వెంకటేష్**

గోదావరిఖని, ప్రభాతవార్త.




తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ( సింగరేణి కాలరీస్ సంస్థకు గుర్తింపు సంఘం ) గౌరవ అధ్యక్షురాలు, భారత జాతీయ జాగృతి సంస్థ వ్యవస్థాపకురాలు, రాష్ట్ర ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బిజెపి రాజకీయ కక్షతో వ్యవహరిస్తున్నారని టిబిజికెఎస్ కోశాధికారి వెంకటేష్ తీవ్రంగా మండిపడ్డారు. రాజకీయ కక్షపూరితంగా ఏదైనా అక్రమ కేసులు బనాయించడానికి బిజెపి కుట్రలు పన్నుతుందని, కుట్రలు తిప్పి కొడతామని ఆయన అన్నారు. కవితపై విచారణ పూర్తిగా రాజకీయ కక్ష అని అన్నారు. కవితపై ఎన్ని అక్రమ కేసులు పెట్టిన సరే రాణి రుద్రమదేవి వలే ఎదుర్కొంటుందని అన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు విషయంలో బిజెపి నాయకుడు బిఎల్ సంతోష్ లాగా పారిపోవడం లేదని, ఈ రోజు దేశ వ్యాప్తంగా ఎక్కడ ఎన్నికలు జరిగినా సరే ఆ రాష్ట్రాల్లో బిజెపి బలహీనంగా ఉందంటే చాలు పాకిస్తాన్ బార్డర్‌లో లేదంటే చైనా బార్డర్‌లో ఏదో ఒక అలజడి జరుగుతుందని, దీనిపైన విచారణ చేపట్టండి ఆదేశాలు ఇస్తూ మభ్య పెడుతున్నారని, భారత దేశం పరువును గంగలో కలిపిన ఆదానికి మీరు మళ్లీ దేశ సంపదను ఇవ్వడం ప్రాజెక్ట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ రోజు ఆదానికి సంబంధించిన ప్రూఫ్‌ను ఆధారాలతో సహా హిండెన్ బర్గ్ అన్ని ఇవ్వడం జరిగిందని, ఆదానీ గ్రూప్ వ్యవహారంపై విచారణ జరపాలని అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు కూడా సెబీని గతంలో ఆదేశించిందని తెలిపారు. కానీ అది కూడా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగించడం లేదని అన్నారు. మన భారత దేశంలో బొగ్గు కేవలం సింగరేణిలో 4వేలకు మాత్రమే లభిస్తే మీరు దానిని 17వేలకు ఆస్ట్రేలియా సంబంధించిన అదానీ బొగ్గును కొనాలని సరూ క్యులర్ జారీ చేసింది నిజం కాదా అని, దీనిపై విచారణ చేపట్టాలని అన్నారు. దేశ వ్యాప్తంగా రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి మభ్య పెట్టి ఇప్పుడు ఆ ఊసే లేదని అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో లక్షకు పైగా ఉద్యోగాల రిక్రూట్‌మెంట్‌లు చేయడం జరిగిందని, అందులో సింగరేణి 19424 మంది యువ కార్మికులు ఈ రోజు ప్రస్తుత ఇంటర్నల్, ఎక్స్ టర్నల్‌గా ఉద్యోగాఉల చేస్తున్నారని, దానికి కారణం కల్వకుంట్ల కవిత, సిఎం కెసిఆర్ అని అన్నారు. కవితపైన కావాలని ఇంకా అన్యాయంగా ఏమైనా చేయాలని చూస్తే మాత్రం సింగరేణి రణరంగంగా మారుతుందని హెచ్చరించారు.

## ఉన్నత లక్ష్యాలు సాధించాలంటే కష్టపడి చదవాలి

*ఆలేరు, ప్రభాతవార్త:*

ఉన్నత లక్ష్యాలు సాధించాలంటే కష్టపడి చదవాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో దీన శరణ్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యంలో కెరీర్ గార్డెన్స్, మెరిట్ అవార్డ్స్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల బహుమతి ప్రధానోత్సవం అందజేసి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుష్పరి శంకరయ్య, మార్కెట్ చైర్మన్ జ్యోతి ప్రవీణ్, ప్రిన్సిపల్ ప్రభాకర్, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి లక్ష్మణ్‌నాయక్, రామకృష్ణ, విద్యాలయం కరస్పాండెంట్ చైర్మన్

## భగత్‌సింగ్ జయంతి వేడుకలు



*పెనుబల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*

మండల పరిధిలోని వీయం. బంజర్ రింగ్ సెంటర్ నందు సిఐటియు ఆధ్వర్యంలో తాండ్ర రాజేశ్వరరావు అధ్యక్షతన గురువారం భగత్‌సింగ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు చలమాల విఠల్‌రావు పాల్గొని భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గాయం తిరుపతిరావు, సిఐటియు జిల్లా కమిటి సభ్యులు నాగమణి, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బెజవాడ సాయి శేషు, సిఐటియు నాయకులు ధనలక్ష్మి, సేవల నేలమ్మ, గరిడేపల్లి లక్ష్మి, ఉమాకుమారి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి

*తల్లాడ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త*



తల్లాడలో 47 మందికి మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పంపిణీ చేశారు. తహశీల్దార్ కె. రవికుమార్ అధ్యక్షతన గురువారం జరిగిన కార్యక్రమంలో చెక్కులను పంపణీ చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లలకు కళ్యాణలక్ష్మి వరంగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీను, ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి, సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు దగ్గుల రఘుపతిరెడ్డి, డి.వెంకట్‌లాల్, డి. భద్రరాజు, చల్లా తిరుమలాదేవి, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, షేక్ ఈసుబ్, గిర్దావర్లు బి. భాస్కర్, శ్రీనివాసాచారి, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మండలంలో జల్ జీవన్ మిషన్ అధికారుల బృందం పర్యటన

## మిషన్ భగీరథ నీటి సరఫరా పట్ల బృందంసంతృప్తి





**కామేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలంలో జల్ జీవన్ మిషన్ అధికారుల బృందం గురువారం పర్యటించారు.కామేపల్లి పంచాయితీ పరిధిలోని గోపాలపురం, బాసిత్‌నగర్ గ్రామాల్లో పర్యటించారు.అకాడమీ ఆఫ్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ఆధ్వర్యంలో అసెస్మెంట్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ సందీప్ కుమార్, రీజినల్ కో ఆర్డినేటర్ వి.మధుకర్‌లు గ్రామస్థాయిలో పర్యటించి మిషన్ భగీరథ పథకం అమలు, నీటి సరఫరా, వినియోగం, క్లోరినేషన్ తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అందుకు సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లను కూడా పర్యవేక్షించారు.మహిళలు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, విలేజ్ వాటర్ శానిటేషన్ కమిటీ సభ్యుల నుండి అభిప్రాయాలను కూడా సేకరించారు.ప్రణాళికలను పర్యవేక్షించి సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మిషన్ భగీరథ నీటిని ప్రజలందరూ త్రాగాలని కోరారు.భగీరథ నీరు సురక్షితం, ఆరోగ్యదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అజ్మీర అర్జున్, దారావత్ బాలునాయక్, ఉప సర్పంచ్ రాయల లక్ష్మయ్య, పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్, ఏఎన్ఎం పి.ఉషారాణి, మిషన్ భగీరథ ఇంట్రా విభాగం అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ బి.సతీష్, గ్రిడ్ విభాగం అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం.చిరంజీవి, వర్క్ ఇన్సిపెక్టర్ కె.అంజంరాజు, సూపర్‌వైజర్ సిహెచ్ రమేష్, లోకల్ పంప్ ఆపరేటర్లు పెరుగు శ్రీను,వీరన్న,ఫిట్టర్ చల్ల లక్ష్మయ్య, గ్రిడ్ లైన్‌మెన్‌లుకనికరపు వినయ్,కనికరపు సంపత్,చిల్లా కోటేశ్వరావు,తమ్మిశెట్టి సంపత్‌కుమార్,గోకినేపల్లి నాగరాజు,పేరసాని సందీప్, పంచాయితీ సిబ్బంది, పంచాయితీ పాలకవర్గ సభ్యులు, మహిళలు, యువజనులు, వాటర్ శానిటేషన్ కమిటీ సభ్యులు, క్లోరినేషన్ కమిటీ సభ్యులు, ధరావత్ వీరన్న, మిషన్ భగీరథ హెల్పర్లు షాహిదా, నాగమణి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### స్వామినాథన్ మృతి వ్యవసాయ రంగానికి తీరని లోటు

**కామేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**
హరిత విప్లవం పేరుతో నూతన సాగుకు బాటలు వేసిన మహానీయుడు ఎంఎస్ స్వామినాథన్ అని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, కామేపల్లి మండలం కొమ్మినేపల్లి మాజీ సర్పంచ్ మూడు కృష్ణప్రసాద్‌నాయక్ గురువారం పేర్కొన్నారు.ఆయన మృతి పట్ల తీవ్ర విచారంను వ్యక్తం చేశారు.ఆహార వృద్ధిలో భారత్ స్వయం సమృద్ధి సాధించేందుకు ఎంతగానో కృషి చేశారన్నారు.ఎక్కువ దిగుబడిని ఇచ్చే వరి వంగడాలను వృద్ధి చేయడంలో ఆయన చేసిన కృషి దేశ వ్యాప్తంగా తక్కువ ఆదాయం పొందుతున్న ఎంతో మంది రైతుల జీవితాలను మార్చేసిందని కొనియా డారు. ఆయన మృతి భారతదేశ వ్యవసాయ రంగానికి తీరని లోటని పేర్కొన్నారు.

## అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని సందర్శించిన పిట్టల రవి



**కామేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**
కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీ టీచర్లు, ఆయాలు గత 18రోజులుగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల రవి గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా అంగన్వాడీల సమ్మెకు సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీలను రెగ్యులర్ చేయాలని, ప్రతి నెల రూ.26వేలు జీతాన్ని చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అదే విధంగా పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్ సదుపాయం కూడా కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు డి.పాపారాణి, ఏ.నాగమణి, పద్మ, ఆదిలక్ష్మి,మరియమ్మ, శ్రీలక్ష్మి, మెహిబూబీ, విజయకుమారి, బేబీ,చిలకమ్మ,జానకి,వినోద,ఆహాల్య,లక్ష్మి,మంగ,నిర్మల గిరిజన సంఘం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, బాదావత్ శ్రీనివాస్, ఏర్పుల శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**
దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను త్యాగం చేసిన భగత్‌సింగ్ 116వ జయంతి వేడుకలు గురువారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య భవన్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి భగత్‌సింగ్ చిత్రపటంకు పలువురు సిపిఐ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకుడు, శాంతినగర్ గ్రామ సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి, సిపిఐ జిల్లా నాయకుడు కనకబండి సీతారాములు, మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, మండల ఏఐవైఎఫ్ కార్యదర్శి పాలపాటి అశోక్, సహాయ కార్యదర్శి ఆలేటి మహేష్, మండల సిపిఐ నాయకులు కుంచె బిక్షం, పోలంపల్లి నారాయణ, మండల ఏఐవైఎఫ్ నాయకులు కృష్ణ, వంశీ, నాగరాజు, వేణు, బాలాజీ పాల్గొన్నారు.

## సాగర్ జలాలు విడుదల చేయాలి...



**ముదిగొండ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :**
సాగర్ జలాలు విడుదల చేసి ఆయకట్టు పరిధిలో పంటలు రక్షించే ప్రయత్నం ప్రభుత్వం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు గురువారం పేర్కొన్నారు. ముదిగొండ మండలం వెంకటాపురంలో జరిగిన సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, కార్యదర్శి బొంతు రాంబాబులు మాట్లాడుతూ.... ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలు రక్షించే ప్రయత్నం ప్రభుత్వం చేయాలని, వేలాది ఎకరాల విస్తీర్ణంలో వరి పంటకు అక్టోబర్, నవంబర్ నెలలో సాగునీరు అవసరం ఏర్పడుతుందని, వాగులు, వంకలు చెక్ డ్యాంలో నీరు అందుబాటులో లేకపోతే జిల్లాలో రైతాంగం పూర్తి స్థాయిలో నష్టం జరిగే అవకాశం ఉందని, ఇప్పటికే సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలు సాగు కావాల్సిన మేరకు కాలేదని, మరోవైపు మిర్చికు తెగుళ్ళు వచ్చి పంట తొలిగిస్తున్నారు. ఉన్న పంటలు రక్షించే బాధ్యతను ప్రభుత్వం గుర్తించి సాగర్ జలాలు విడుదల షెడ్యూల్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులు రుణమాపీ సంపూర్ణంగా అమలు చేయాలని, ఖమ్మం జిల్లాలో 60శాతం రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయల వెంకటేశ్వరరావు, తాతా భాస్కర్‌రావు, సహాయ కార్యదర్శి వాసిరెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

**కామేపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**



మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు.సీఐటీయు మండల కమిటీ ఆధ్వర్యంలో కామేపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెను గురువారం ప్రారంభించారు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల నాయకులు ఉపతల వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాదావత్ శ్రీనివాస్,ఏర్పుల శాంతయ్య, మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్షురాలు గోవిందమ్మ, అనసూర్య, బుచ్చమ్మ, నాగమణి, సైదమ్మ, మరియమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.




## ఆనందోత్సవాలతో గణేష్ నిమజ్జనోత్సవం



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**
వినాయక చవితి నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ముగింపు రెండవ రోజైన గురువారం నేలకొండపల్లి నందు వివిద వీధులలో ఏర్పాటు చేసిన మరి కొన్ని గణేష్ విగ్రహాలను పలు వాహనాల పై అందంగా అలంకరించి ఆయా వినాయక విగ్రహ ఉత్సవ కమిటీలు, భక్తులు గ్రామ వీధులలో ఊరేగింపుగా శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. డిజే సౌండ్ సిస్టమ్‌తో, మేళ్ళతాళాలు, డప్పు వాయిద్యాలు, కోలాట బృందాలతో, బాణా సంచా పేలుళ్ళ మధ్య భక్తులు నృత్యాలు చేస్తూ రంగులు చల్లుకుంటూ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్నారు. గణపతి బప్పా మోరియా, గణేష్ మహరాజ్‌కీ జై అంటూ భక్తులు, పిల్లలు, యువతి, యువకులు నినాదాలు చేస్తూ అత్యంత ఉత్సాహంగా నిమజ్జనోత్సవ వేడుకలలో డ్యాన్స్‌లు చేసారు. భక్తులకు పులిహోర పంపిణీ చేసారు. అనంతరం, వినాయక విగ్రహల నిమజ్జనోత్సవంలో భాగంగా కొందరు వినాయక విగ్రహలను నేలకొండపల్లి గ్రామ వద్ద గల కత్తువలోను, ముజ్జుగూడెం గ్రామం వద్ద గల బాలసముద్రం చెరువులోను నిమజ్జనం చేసారు.

## భగత్‌సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**
దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను త్యాగం చేసిన భగత్‌సింగ్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని బిజేపి నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. గురువారం కొత్తకొత్తూరు గ్రామం నందు బిజేపి యువమోర్చా ఆధ్వర్యంలో అమరజీవి భగత్‌సింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటంకు ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల యువమోర్చా అధ్యక్షుడు తోగాటి నాగాచారీ, బిజేపి మండల నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, విశ్వకర్మ మండల అధ్యక్షుడు ఉపేంద్రచారి, వివిద రాజకీయ పార్టీల నాయకులు రావెళ్ళ అజయ్‌కుమార్, రావెళ్ళ కోటేశ్వరరావు, కళ్యాణం నాగేశ్వరరావు, బొమ్మ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపంథా నిరసన ప్రదర్శన

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**



సిపిఐఎంఎల్ ప్రజాపంథా భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండ చరణ్‌ను చర్ల పోలీసులు అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపడాన్ని నిరసిస్తూ ప్రజాపంథా ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు ధర్నా, రాస్తారోకో నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. ప్రభుత్వ, పోలీసు చర్యలను ఖండిస్తూ వారు నినాధాలు చేసారు. ఈ కార్యక్రమంలో సిపై పుల్లయ్య, బందెల వెంకయ్య, ఆర్.శివలింగం, ఎన్‌వి రాకేష్, పగిడికత్తుల రామదాసు, చిర్రా బిక్షం, ఆనంద్, పెద్ద వెంకన్న, వెంకటనర్సు తదితరులు పాల్గొన్నారు.

# బై బై గణేశా





**-మండలంలోని పలు గ్రామాల్లోని వినాయకుల శోభాయాత్ర**

**-గణనాధునికి ప్రత్యేక పూజలు**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా దాదాపు అన్ని గ్రామాల్లోని వీధి వీధులలో వరసిద్ధి వినాయకుల స్వామి నవరాత్రులు పూర్తి చేసుకున్నారు. కొన్ని మండపాలలోని గణేషుడు బుధవారం సాయంత్రం మేల తాళాలలో డప్పుల మోతలతో యువకుల కేరింతల నృత్యాలతో విద్యుత్ వెలుగులతో ప్రధాన వీధులలో ఊరేగింపుగా శోభయమానంగా బయలుదేరాయి. నాగినేని ప్రోలు గ్రామంలోని రజక సెంటర్ నందు ఏర్పాటు చేసిన వినాయకుల స్వామి, గొమ్మూరు కాలనీలో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయకుల స్వామి, రెడ్డిపాలంఒల మరో రెండు చోట్ల ఏర్పాటు చేసిన వినాయకుల స్వామి వారి శోభాయాత్ర గ్రామ పుర వీధులలో ఘనంగా నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయా మండపాలకు సంబంధించిన కమిటీ సభ్యులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. శాంతి స్కూల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద బుధవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 2000 మంది భక్తులు పాల్గొన్నారు. హైస్కూల్ సెంటర్‌లో శ్రీ హనుమాన్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద గోపూజ కార్యక్రమం అత్యంత వైభవ వేదంగా ప్రధాన అర్చలకులు వేదమంత్రాల నడుమ ఏర్పాటు చేశారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బుధవారం చిన్నారులచే సాంస్కృతిక నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని మిగిలిన మండపాలలో ఉన్నటువంటి గణనాధుడి శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. రెడ్డిపాలంలో హై స్కూల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన గణనాధుడిని కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారు బావిలో నుంచి వచ్చినట్లుగానే రథయాత్రలో అదే విధమైనటువంటి సెట్టింగులు ఏర్పాటు చేసి భక్తులకు కనువిందు చేశారు. శ్రీ హనుమాన్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ మండపం వద్ద ప్రతి సంవత్సరం ట్రెండ్ సెటర్‌గా ఏదో ఒక ప్రయోగం చేస్తూ మండలంలో యూత్ కమిటీకి ఒక ప్రత్యేకతను చాటకుంటూ వస్తున్నారు. ఇదే క్రమంలో ఈ సంవత్సరం కూడా బావిలో నుండి వినాయకుడు దర్శనమిచ్చే విధంగా శోభాయాత్రలకు రథంపై విద్యుత్ వెలుగులు మధ్య ఏర్పాటు చేశారు. గ్రామ ప్రధాన పురవీధులలో భక్తులను ఆకట్టుకున్నారు.

# మా నాన్న నాకు ఇచ్చిన ఆస్థి మీరు

**-ఖమ్మం నా ఇల్లు, ఇక్కడ ప్రజలంతా నా కుటుంబ సభ్యులు**

**-నా ప్రజలకు ఏదైనా చెయ్యాలన్న తపనతోనే వేల కోట్లు ఖమ్మంకు తీసుకొచ్చా**

**-బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న పనులను చూసి మళ్ళీ కాపాడుకోవాలి**

**-రాష్ట్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం నగరంలోని 18వ డివిజన్ ముస్తఫా నగర్ నందు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బొమ్మ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. ఖమ్మం నా ఇల్లు, ఇక్కడ ప్రజలంతా నా కుటుంబ సభ్యులు అన్న భావంతోనే రాజకీయాల్లోకి వచ్చానని, ఇక్కడ ప్రజల్లో నేను ఒకడిని అని, ఇక్కడ చదువుకుని, ఇక్కడ తిరిగిన వాడిని అని, నా ఇల్లు బాగుండాలని, నా ప్రజలకు ఏదైనా చెయ్యాలని అన్న తపనతోనే వేల కోట్లు ఖమ్మంకు తీసుకొచ్చి ఇక్కడ ప్రజలకు కావాల్సిన అన్ని సదుపాయాలు, సౌకర్యాలు కల్పించిన అని అన్నారు. మా నాన్న హాయం నుండి గెలిచినా, ఓడిన పక్క దిక్కులు ఎప్పుడూ చూడలేదని, ప్రజల కోసమే పనిచేస్తున్నానని అన్నారు. మా నాన్న నాకు ఇచ్చిన అస్థి మీరు అని, ఇక్కడ ప్రజల అభివృద్ధి, సంక్షేమం నా బాధ్యతగా భావిస్తున్నా కాబట్టే ఇన్ని కోట్ల నిధులు నిస్వార్ధంగా తీసుకొచ్చిన అని అన్నారు. అభివృద్ధి విషయంలో ఒళ్లు దాచుకోకుండా పని చేశానని, మీరు కూడా ఇక్కడ జరిగిన అభివృద్ధిని గుర్తించాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న పనులను చూసి మళ్ళీ కాపాడుకోవాలని, ఎన్నికలు వచ్చినప్పుడు సహజంగా చాలా మంది వస్తారని, స్వార్ధంతో కూడిన ప్రేమ చూపిస్తారని, కన్నీళ్లు పెట్టుకుంటారని, వాటికి కరగాల్సిన పని లేదని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో ఉందని, ఒకప్పుడు ప్రతి ఇంటికి ఇన్వెర్టర్లు ఉండేవని, కానీ ఇప్పుడు ఉన్నాయా, రైతులకు, గృహాలకు 24 గంటలు విద్యుత్ ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. ఓట్ల కోసం ఆచరణ సాధ్యం కాని పథకాలు కాంగ్రెస్ చెబుతుందని, అది అయ్యే పనేనా అని, కేసీఆర్ ఇచ్చిన దానికి డబుల్ ఇస్తాం అంటున్నారని, కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని



ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంను మళ్ళీ ఆదరించి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, వర్తక సంఘం అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు, కార్పొరేటర్‌లు కమర్తపు మురళీ, మందడపు లక్ష్మీ, మక్బూల్, కొప్పు నరేష్ కుమార్, మెంతుల శ్రీశైలం, బండారు శ్రీనివాసరావు, పిండిపోలు రాంమూర్తి, మన్నెం కృష్ణ, ఉగారు మాధవి, సుజాత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## స్కీం వర్కర్లను నిర్లక్ష్యం చేస్తే పతనం తప్పదు

**- డిమాండ్లు పరిష్కరించి సమ్మెలను నివారించండి**

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 28 – ప్రభాతవార్త:**

ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్లను నిర్లక్ష్యం చేస్తే కేసీఆర్ ప్రభుత్వానికి పతనం తప్పదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని బస్టాండ్ సెంటర్ చిల్డ్రన్స్ పార్కు ఎదుట ఏఐటీయూసీ అనుబంధ అంగన్‌వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు చేపట్టిన నిరసన శిబిరాన్ని కూనంనేని సందర్శించి సంఘీభావం తెలిపారు. కేసీఆర్ పాలనలో ఏ ఒక్క ఉద్యోగి సంతోషంగా లేరని, వారి న్యాయమైన డిమాండ్లు సమస్యలు పరిష్కరించకుండా ఏండ్ల తరబడి ప్రభుత్వం ఊడిగం చేయించుకుంటుందని అన్నారు. కనీస వేతనాలు చట్ట బద్ద హక్కుల అమలు కోసం సీఎం కేసీఆర్ హామీ నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సత్యనారాయణ, వై.శ్రీనివాస్‌రెడ్డి, డి.వీరన్న, ఆశాలు కళావతి, పద్మావతి, శైలజ, జయ, లక్ష్మీ, మనీలా పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సిద్ధం

**-పినపాక ఈఆర్‌వో, ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

**భద్రాచలం ప్రభాతవార్త:**



అక్టోబర్ 4వ తేదీ నాటికి తుది జాబితా వెలువడు తున్నందున తెలంగాణ రాష్ట్ర సీఈఓ ఆదేశానుసారం పినపాక 110 ఎస్టీ నియోజక వర్గం సంబంధించిన అన్ని మండలాల ఓటర్ల జాబితా సిద్ధం చేయడం జరిగిందని 110 పినపాక ఎస్టీ నియోజకవర్గ ఈఆర్ఓ, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ గురువారం ఒక ప్రకటనలో తెఇపారు. పినపాక నియోజకవర్గం సంబంధించిన ఏడు మండలాల తహసిల్దార్లు, సీఈఓ ఆదేశానుసారం, జిల్లా కలెక్టర్, ఈఆర్ఓ ప్రత్యేక ఆదేశాలతో మండలాల్లోని అన్ని పోలింగ్ స్టేషన్‌లో 6, 7, 8 ఫారాలకు సంబంధించిన అన్ని పనులు కంప్లీట్ చేయడం జరిగిందని, ఓటర్ల చనిపోయిన వివరాలు, నమోదు వివరాలు, పోలింగ్ స్టేషన్ల మార్పులు, అలాగే దివ్యాంగులకు ప్రత్యేకంగా ఓటర్ జాబితాలో మార్కింగ్, అన్ని పోలింగ్ స్టేషన్‌లలో ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎఈ ఆర్ఓ రాఘవరెడ్డి, ఎలక్షన్ సహాయకుడు రామ్ నాయక్ పాల్గొన్నారు.

## పర్ణశాలను సందర్శించిన ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ (క్యాబినెట్ మినిష్టర్ హోదా) కొమ్మినేని శ్రీనివాసరావు కుటుంబసభ్యులతో కలిసి దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలను గురువారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయ అధికారులు కొమ్మినేని కుటుంబాన్ని సాదరంగా దేవాలయంలోకి ఆహ్వానించారు. అనంతరం శ్రీసీతారామచంద్రస్వామి వారికి కొమ్మినేని కుటుంబం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం పక్కనే ఉన్న సీతమ్మవారి పంచవటి కుటీరాన్ని తిలకించారు. పర్ణశాల ప్రాశస్త్యాన్ని ఆలయ అధికారులు వేదపండితులు ఆయనకు వివరించారు. ఆయన వెంట దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్‌రావు, ఆర్‌ఐలు ఆదినారాయణ, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.